


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 29 మే 2025 పేజీలు 15


## వర్షాకాల ప్రణాళికకు

# సిద్ధం కావాలి

- జలమండలి సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం
- నాణ్యమైన నీటి సరఫరాకు చర్యలు
- హాట్ స్పాట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలి
- 300 గజాలకుపైగా ఉన్న నివాసాల్లో ఇంకుడుగుంత తప్పనిసరి
- బోర్డు ఆర్థిక పరిస్థితిపై ఆరా.. అండగా ఉంటామని వెల్లడి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ముందస్తు వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ చర్యలు తీసుకుంటామని హైదరబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 28 మార్చ్ బుధవారం రోజున ఖైరతాబాద్లోని జలమండలి కార్యాలయంలో వర్షాకాల ప్రణాళిక 90 రోజుల కార్యచరణ, పురోగతిలో ఉన్న పలుప్రాజెక్టు పనులపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ ఉన్నత అధికారులతో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో డైరెక్టర్లు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తాగునీటి సరఫరా మరియు మురుగునీటి నిర్వహణపై మిగతా 2లో



## రోడ్డు విస్తరణ పనులను

# త్వరగా పూర్తిచేయాలి

**దుండిగల్ మున్సిపాలిటీ సమీక్షలో ఎమ్మెల్యే వివేక్**





కొంపల్లి, మేజర్ న్యూస్: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ - మియాపూర్, బహదూర్ పల్లి - కొంపల్లి రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో అభివృఎద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లంపేట్ రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు వంటి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చున్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ వార్డులలో పెండింగ్ లో ఉన్న అభివృఎద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి దుండిగల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృఎద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ట్రాఫిక్ ఏసిపి గిరి ప్రసాద్, ఎమ్మార్వో మతిన్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సురవరం ప్రతాపరెడ్డి కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకం

- నిజాం పాలనకు వ్యతిరేకంగా కలంతో ఎదురొడ్డి నిలిచిన ధీరుడు
- రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా తన కలంతో ఎదురొడ్డి నిలిచిన ధీరుడు, తెలంగాణ వైతాళికులు సురవరం ప్రతాప రెడ్డి అని రాష్ట ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ కొనియాడారు. తెలంగాణ భాషా, యాసా, గుర్తింపు కోసం ప్రతాప రెడ్డి చేసిన కృఎషి తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతాప రెడ్డి కేవలం సాహితీవేత్త మాత్రమే కాదని, స్వాతంత్ర పోరాట యోధులని ప్రశంసించారు. సురవరం ప్రతాప రెడ్డి 129వ జయంతిని పురస్కరించుకుని సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి సాహితీ పుర్కసారం 2025 ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం బషీర్ భాగ్ ప్రెస్ క్లబ్, సురవరం ప్రతాప రెడ్డి ఆడిటోరియంలో జరిగింది. శాంతా వసంతా ట్రస్ట్ సౌజన్యంతో సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ అధ్వర్యంలో సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఎల్లారి శివా రెడ్డి అధ్యక్షతన జరిగిన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్ , విశిష్ట అతిథులుగా శాంతా వసంతా ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ కె.ఐ.వర ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరానికి గాను ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ అనుమాండ్ల భూమయ్య, ప్రముఖ రచయిత, పరిశోధకులు డాక్టర్ సంగి శెట్టి శ్రీనివాస్ కు సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి సాహితీ పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. సభలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలుగు భాషా పరిరక్షణ కోసం ఏనలేని కృఎషి చేసిన సురవరం ప్రతాప రెడ్డి , భావి తరాలకు గుర్తు ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడం ద్వారా ఆమహానీయుడిని సముచితంగా గౌరవించిందన్నారు. తెలంగాణ భాషా, యాసకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రతాప రెడ్డి ప్రముఖ రచనలను పుస్తక రూపంలో తీసుకురానున్నామని, ఇందుకు సంబంధించి సలహాలు, సూచనలు ఇవ్వాలని సాహితీవేత్తలను మంత్రి కోరారు. కె.ఐ.వర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. సురవరం ప్రతాప రెడ్డి నిజమైన హిరో అని కొనియాడారు. నిజాం కాలంలో తెలుగును చదువుకోవడం పక్కన పెడితే, కనీసం ఉచ్చరించే పరిస్థితి కూడా లేని విపత్కర పరిస్థితుల్లో తెలుగు భాష కోసం పోరాటం మిగతా 2లో

## భోజగుట్టలో నిర్మించే డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు

# ఇళ్ళ పట్టాలను పంపిణీ చేసిన తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి





అబిడ్స్‌జోన్ ఇన్‌చార్జ్జి,మేజర్‌న్యూస్‌ః భోజగుట్టలోనున్న గుడిసెవాసులకోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్మించే డబుల్‌బెడ్ రూమ్‌లో లబ్ధిదారులను ఆసిఫ్‌నగర్ మండల అధికారులు ప్రత్యేకంగా సర్వే నిర్వహించి,అర్హులైన లబ్ధిదారులకు ఈనెల 17వ తేదిన ఇళ్ళ పట్టాల ప్రంపిణీ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారంచుట్టిన నేపథ్యంలో బుధవారం విజయనగర్‌కాలనీలోగల ఆసిఫ్‌నగర్ మండల కార్యాలయంలో మండల తహసిల్దార్ సరిప్రగడ జ్యోతి ప్రత్యేకంగా మండల డిప్యూటీ తహసిల్దార్ ఏ.ప్రశాంతితోకల్సి 80 మంది లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి మాట్లాడుతూ భోజగుట్టలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించేందుకు శ్రీకారంచుట్టిన నేపథ్యంలో ఇక్కడి స్థలంలోనున్న గుడిసెలు,ఇళ్ళ స్థలాల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులవద్దనున్న అన్ని వ్యక్తిగత వివరాలు,ధృవీకరణ పత్రాలను పూర్తిగావిచారించిన తర్వాతనే, వారి పేరిట డబుల్ బెడ్ రూమ్‌లను నిర్మించి, లబ్ధిదారులకు అందజేసేందుకు తగిన సన్నాహాలు ప్రారంభిస్తున్నామని,ప్రస్తుతం ఇక్కడ నివసిస్తున్న 515 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపు ఇళ్ళ పట్టాలను అందజేస్తున్నామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఏ. ప్రశాంతి,ఆర్.ఐ.ఎస్.స్వాతి,వి.ఆర్.ఓ. నర్సింహారెడ్డి,జూనియర్ అసిస్టెంట్ స్వప్న,వి. శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ఘనత కేవలం ఎన్టీఆర్‌కే దక్కింది

## టి.డి.పి. నాయకురాలు సి.ఆర్.స్వరూపారాణి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్జి,మేజర్‌న్యూస్‌ః టి.డి.పి. వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 102 జయంతిని పురస్కరించుకుని బుధవారం విజయనగర్‌కాలనీలో టి.డి.పి. గ్రే టర్ హైదరాబాద్ సీనియర్ నాయకురాలు సి.ఆర్.స్వరూపరాణి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సి.ఆర్. స్వరూపారాణి ప్రత్యేకంగా ఏన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, కేక్‌ను కట్‌చేసి,అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం సి.ఆర్.స్వరూపారాణి మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని దేశ,విదేశాలకు విస్తరించిన ఘనత కేవలం ఏన్టీఆర్‌కే దక్కుతుందని,ఏన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు తెలుగు జాతి అభ్యున్నతికి ఏంతో కృషి చేశాయని ఆమె గుర్తు చేశారు. సినీ చిత్ర రంగంలోనుంచి ప్రజా సేవకు అంకితం అయి,టి.డి.పి. పార్టీని స్థాపించి, కేవలం 9 నెలల్లోనే టి.డి.పి. పార్టీ భారీ మెజారిటీని సాధించి,ఏన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి,దేశంలోనే సరికొత్త రికార్డును సృష్టించారన్నారు. తెలుగు భాష ప్రతిష్టకు దేశ,విదేశాల్లోసైతం ఎంతో పేరు,ప్రతిష్టలు తీసుకువచ్చారని ఆమె చెప్పారు.

## సురవరం ప్రతాపరెడ్డి కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకం

మొదటి పేజీ తరువాయి :

చేసిన మహా యోధుడన్నారు. కార్యక్రమంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి, సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ కార్యదర్శి సురవరం పుష్పలత, ట్రస్టు సభ్యులు సురవరం కృష్ణవర్ధన్ రెడ్డి, సురవరం రఘువర్ధన్ రెడ్డి, సురవరం విజయభాస్కర్ రెడ్డి, సురవరం రంగా రెడ్డి, సురవరం అనిల్ కుమార్ రెడ్డి, సురవరం కపిల్, పలువురు కవులు, సురవరం ప్రతాప రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి సహకరించాలి

### మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వినతి



మాదాపూర్,మేజర్ న్యూస్ : జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని బుధవారం జిహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన కూరగాయల మార్కెట్ అభివృద్ధి, అదేవిధంగా డివిజన్ లోని పలు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు .ఈ మేరకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్ ఉన్నారు.

# వర్షాకాల ప్రణాళికకు సిద్ధం కావాలి

మొదటి పేజీ తరువాయి :

ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన శుద్ధిచేసిన నీటిని సరఫరా చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. అలాగే సీవరేజ్ రహదారులపై సీవరేజ్ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమయంలో కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున తగిన మోతాదులో క్లోరిన్ ఉండేలాగా చూసుకోవాలని సూచించారు.ఇప్పటికే జలమండలి, జీహెచ్ఎంసీ 146 వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించిందని, వాటిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. జలమండలి అధికారులు, సిబ్బంది 90 రోజుల కార్యాచరణ విజయవంతం చేసి, సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫిర్యాదులను 30 శాతం తగ్గించడంపై ఎండీతో సహా అందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ 90 రోజుల ప్రణాళికలో చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణం పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.గత ఏడాది వేసవిలో 40 వేల వినియోగదారులు అధికంగా ట్యాంకర్లు బుక్ చేసినట్టు తెలిపారు. ఆ ప్రాంతంలో సర్వే చేస్తే వారి ప్రాంగణంలో ఇంకుడు గుంతలు లేనట్లు గుర్తించామన్నారు. వారందరికీ ఇంకుడు గుంటలు ఉంటే భూగర్భ జలాలు పెరిగి ఈ దుస్థితి రాకపోయేదని అన్నారు. 16 వేల మందికి ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా నోటీసులు జారీచేసి చేసినట్టు మంత్రి తెలిపారు. ఓఆర్ఆర్ పరిధిలోని 300 గజాల పైన ఉన్న ప్రతీ ప్రాంగణంలో ఇంకుడు గుంతలు నిర్మించడానికి ప్రతిఒక్కరూ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో దానిపై ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.జలమండలి ఆర్థిక పరిస్థితిపై ఆరాతీసిన మంత్రి రెవెన్యూ పెంచుకోవడానికి, నీటి వృథాను అరికట్టడానికి, లీకేజీలను అరికట్టడానికి, ప్రజలలో నీటి వృథా తగ్గించేలా అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అక్రమ నల్లా కనెక్షన్లపై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన, వివిధ శాఖలనుంచి జలమండలికి రావాల్సిన బకాయిలపై ముఖ్య మంత్రితో మాట్లాడుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రభుత్వం బోర్డు తన కాళ్లమీద తాను నిలబడేలాగా అన్నీ రకాలుగా చేయుతనిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం అందించే స్కీమ్లను వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని.. దానికనుగుణంగా తాగునీరు, మురుగునీటి శుద్ధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి అన్నారు. అందులో భాగంగా 7వేల కోట్లతో గోదావరి ఫేస్ 2,3 ప్రాజెక్టును పనులను చేపట్టిందని, మురుగునీటి శుద్ధికై 39 ఎస్టీపీలను నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రానున్న 30 ఏళ్ల వరకు నీటి అవసరాలకు భరోసా ఉంటుందని వివరించారు. ప్రజలకు నీటి సరఫరా, మురుగునీటి సమస్యలపై జలమండలి కస్టమర్కేర్ 155313 కి ఫిర్యాదు చేయవచ్చుని తెలిపారు.అంతకుముందు జలమండలి ఎండీ అశోక్రెడ్డి, జలమండలిలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు, పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు, బోర్డులోని వివిధ విభాగాలు.. పనితీరు, హైదరాబాద్ నగరానికి సరఫరా చేస్తున్న వివిధ ప్రాజెక్టులు, ఎస్టీపీలు, రెవెన్యూ ఆదాయ వ్యయాలతోపాటు భవిష్యత్తు ప్రణాళికను ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే 90 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌవరనీయులైన రేవంత్ రెడ్డి 2024 అక్టోబర్ 2న (గాంధీ జయంతి) ప్రారంభించామని, నగరంలో దీర్ఘకాలికంగా ఉన్న మురుగునీటి సమస్యలతో పాటు రోజూవారీగా వచ్చే ఫిర్యాదులను సైతం తగ్గించడం, భూగర్భ జలాల పెరుగుదలకు ఇంకుడు గుంతలు నిర్మించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఒక్క రూపాయి అదనంగా ఖర్చు పెట్టకుండా, ఉన్న వనరులనే ఉపయోగించుకుంటూ చేస్తున్న ఈ కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయడానికి బోర్డు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తోందని చెప్పారు. జీఐఎస్ ఆధారిత మొబైల్ యాప్తో పాటు ప్రత్యేకడాష్బోర్డ్ ఏర్పాటు చేసి ప్రధాన కార్యలయం నుంచే ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 3600కిలో మీటర్ల మురుగునీటి పైపులైన్, 3 లక్షల మ్యాన్ హోళ్లలో వ్యర్థాల తొలగించి శుభ్రపర్చడమేలక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. అయితే ఇప్పటివరకు 24650ప్రాంతాల్లో మొత్తం 3,261.84కి.మీ మురుగునీటి పైపులైన్లు, 2.54 లక్షల మ్యాన్హోళ్లలో డీ-సిల్టింగ్ చేసినట్టు వివరించారు. దీనివల్ల నగరంలో 30 శాతం సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫిర్యాదులు తగ్గినట్టు ఈ సందర్భంగా ఎండీ వివరించారు. అలాగే ఈ 90 రోజుల ప్రత్యేక ప్రణాళికలో ఇంకుడు గుంతలను సైతం నిర్మించాలని జలమండలి సంకల్పించిందని అన్నారు. ఎండిపోయిన 58 బోర్వెల్ల చుట్టు 41 ఇంకుడు గుంతలను జలమండలి నిర్మించింది. వీటిని బోర్డు నిధులతో నిర్మించారని చెప్పారు.

ఇవే కాకుండా.. 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ప్రాంగణం కలిగి ఇంకుడు గుంతలు లేని వినియోగదా రులు వాటిని నిర్మించుకునేలా లక్ష్యం పెట్టుకున్నామని అన్నారు. అలాగే ఇంకుడు గుంతలు లేని వినియోగ దారులకు.. వాటిని నిర్మించుకోవాలని నోటీసులు జారీ చేస్తున్నట్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకునేందుకు కావాల్సిన సహాయ సహకారాలను ఎన్జీవోలు ఇస్తున్నట్లు అన్నారు. జలమండలి ఇచ్చిన ప్రోత్సాహం, చేసిన మార్గదర్శకత్వంలో.. ఇప్పటిదాకా 102 మంది వినియోగదారులు తమ ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించు కున్నట్లు వివరించారు. ఇవేకాకుండా వేసవి కార్యచరణ, వర్షాకాల కార్యచరణ ప్రణాళిక, కొత్త ప్రాజెక్టులు, పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన ప్రాజెక్టులపై జలమండలి ఎండీ మంత్రికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డైరెక్టర్ అమరేందర్రెడ్డి, కోర్సిటీ సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు, ట్రాన్స్మిషన్ అధికారులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతోనే జీవితానికి సార్ధకత : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

## - నేను సైతం సమాజసేవలో రాహుల్ ప్రదీప్ - సామాజిక సేవతో మానసిక సంతృప్తి అంటున్న రాహుల్ ప్రదీప్



హైదరాబాద్ మేజర్ న్యూస్, సామాజిక సేవా కార్యక్రమాలతోనే వ్యక్తులకు ఓ గుర్తింపు లభిస్తాయని, అలాంటి వారు నలుగురికి ఆదర్శంగా నిలుస్తారని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో రాహుల్ ప్రదీప్ అమ్మ నాన్న దాసరి శ్రీనివాస్ రావు మైనేని ప్రసన్న జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ పంపిణీ వెంకటేష్ గౌడ్ పాల్గొని బాటసారులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలతోనే జీవితానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. చేయూత సేవలు మాటల్లో చెప్పలేనిదని, చేతుల్లో చేసి చూపించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా పదిమందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు ఎవరు నిర్వహించిన వారు అభినందనీయులని అన్నారు. ప్రతి ఒక్కరు కొంత మేరకైనా సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం రాహుల్ ప్రదీప్ మాట్లాడుతూ ప్రస్తుతం రోహిణి కార్తె ఎండలు, వడగాలులు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ సయమంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు, ఎండలకు సేదతీరేందుకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు 700 నుంచి 900 మందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎల్ ప్రసాద్, పోశెట్టి గౌడ్, కాశీనాథ్ యాదవ్, జర్నలిస్టులు తేల్ల హరికృష్ణ, బుల్లెట్ రవి, రాకేష్ , హరి, అర్జున్, రవీందర్, మహేష్, మారుతి, అనిల్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్ : శ్రీ రామోజు శివకుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, స్వర్గీయ ఎన్టీఆర్ అని టీటీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కూకట్ పల్లి డివిజన్ కాంటెస్టెంట్ కార్పొరేటర్ శ్రీరామోజు శివ కుమార్ అన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా శివకుమార్, వివేకానందనగర్ డివిజన్ లో టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి పాతూరి వెంకట్రావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సీనియర్ నాయకులు ఎన్.ఎస్ రాజు, రాంబాబు, సిద్దయ్య, వెంకటయ్య, భీమ్, హరిబాబు, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీధర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, అర్జున్, సాయిలు, నరసయ్య, బాబురావు, బుగ్గయ్య, సాయిబాబా, సీత, టి.ఎన్.ఎస్.ఎఫ్ చేవెళ్ల పార్లమెంట్ సీనియర్ నాయకులు సాయిరాం, సందీప్, సిరాజ్, ఉత్తం, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆస్తిలో హక్కును కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :నటుడిగా కళారంగానికి, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారకరామారావు ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలు బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆయన అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెపిహెచ్బి కాలనీ వసంతనగర్ లోని బస్ స్టాప్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పాలనలో ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయఅన్నారు. మహిళలకు తొలిసారిగా ఆస్తిలో హక్కును కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు. ఎన్టీఆర్ క్రమశిక్షణ పట్టుదల దీక్షతో ఎదిగి తెలుగు ప్రజలందరికీ ఆరాధ్య దైవంగా మారారు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికి ఓ గుర్తింపును గౌరవాన్ని సాధించిపెట్టిన ఆయన జీవితం ధన్యం అన్నారు. నేటి యువతకు ఎన్టీఆర్ జీవితం ఒక గ్రంథంలా ఉపయోగపడుతుందన్నారు. ఎన్టీఆర్ కుల మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా ఎదిగిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, దినేష్ కుమార్, శివ కుమార్ గౌడ్, ఫన్నీ, అప్పారావు, ఎస్ మధు, శ్రీనివాస్ బాబు, కే సత్యనారాయణ, భాను, లక్ష్మీనారాయణ, యుగేందర్, శ్రీను, శ్రీనివాసరావు, సాయిబాబా చౌదరి, శివ చౌదరి ,రమణ, అస్లాం తదితరులు పాల్గొన్నారు.



నందమూరి తారక రామారావు గ 102 వ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ చౌరస్తా వద్ద శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, పీ ఎస్ రాజు, నర్సింహ నాయుడు, బ్రహ్మానంద రెడ్డి, మాధవ రెడ్డి, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు 'హాజ్ యాత్ర' పవిత్ర కార్యం : హబీబుద్దీన్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ముస్లింలకు 'హాజ్ యాత్ర' ఓ పవిత్ర కార్యక్రమమని,చిరకాల వాంఛ అని ఉల్ఫత్ నగర్ మసీదు కమిటీ అధ్యక్షుడు, కాలనీ అధ్యక్షుడు హబీ బుద్దీన్ అన్నారు. మౌలాలి నుంచి హాజ్ యాత్రకు వెళుతున్న అబ్దుల్ రజాక్ సాహేబ్, మోయిన్ సాహేబ్, సుహాన్ సాహేబ్ ముస్లిం సోదరులను బుధవారం ఉల్ఫత్ నగర్ మసీదులో ఆయన, ధర్మ్ గురు ముఫ్తీ సదాత్ హుస్సేన్ తో కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హబీబుద్దీన్ మాట్లాడుతూ... హాజ్ యాత్ర ముస్లింలకు ఓ పవిత్ర కార్యమని, ప్రతి ముస్లిం ఒక్కసారైనా హాజ్ కు వెళ్ళి రావాలని కోరుకుంటారన్నారు. ఈ సందర్భంగా హాజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులు అందరూ క్షేమంగా వెళ్ళి, తిరిగి ఇంటికి క్షేమంగా చేరు కోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ధర్మ్ గురు ముఫ్తీ సదాత్ హుస్సేన్ సాహేబ్, కమిటీ సభ్యులు ఎం.ఎ. ఖయ్యూమ్, సాధిక్, షౌకత్, మహ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

తారక రాముని జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ ఘాటును సందర్శించిన జూబ్లీ హిల్స్ సీనియర్ నాయకులు, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహన్ రావు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



# కథల బడి...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సాహిత్యం ఎప్పుడు సమాజ హితాన్ని కోరుకుంటుంది. సమాజ హితాన్ని కోరేదే సాహిత్యం అవుతుంది. అట్లా సాహిత్యం అనేక ప్రక్రియలలో వ్యాపించి ఉంది. ఆ సాహిత్య ప్రక్రియలలో కథ సాహిత్యము బలమైన ముద్ర వేసుకుంది. అలాంటి కథా సాహిత్యాన్ని నేటి తరం రచయితల చెంతకు తీసుకెళ్లదలిచింది తెలంగాణ సాహిత్య అకాడమీ అని కార్యక్రమం నిర్వాహకులు అకాడమి కార్యదర్శి నామోజు బాలాచారి అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యం లో కదల వర్క్ షాప్ రోజంతా జరిఫింది "కథ కార్యశాల" కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా నేటితరం రచయితలకు కథలపై అవగాహన కలిగించి, 'కథలు ఎలా రాయాలి' అన్న అంశంపై ఒక్కరోజు 'కథా కార్యశాల'ను నిర్వహించింది. కథా శిక్షణా కార్యక్రమానికి ముఖ్య ప్రసంగకర్తగా ప్రముఖ కథ రచయిత పెద్దింటి అశోక్ కుమార్ పాల్గొని కథలు రాయడం కోసం రచయితలు కథకు కావలసిన వస్తువును ఎలా ఎన్నుకోవాలో, కథను ఎలా ప్రారంభించాలో, అందుకు తగిన శిల్పము, పాత్రల వైచిత్రీకరణ, సంభాషణలు, ముగింపు తదితర అంశాలపై సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. వందమందికి పైగా పాల్గొన్న ఉత్సాహవంతులైన రచయితలు, సాహితీవేత్తలను తన ప్రసంగంతో ఆకటు కున్నారు అశోక్ కుమార్ . ఈ కథ శిక్షణ కార్యక్రమంలో మరొక వక్తగా పాల్గొన్న ప్రముఖ కథా రచయిత కాలువ మల్లయ్య తను కథ రచనల్లో అను సరించిన అనుభవాలను వారికి తెలియజేశారు. అలాగే ముగింపు కార్య క్రమానికి ప్రత్యేక వక్తగా విచ్చేసిన డాక్టర్ వెల్దండి శ్రీధర్ పాల్గొని నేటి తరం కొత్త రచయితలకు తెలంగాణ సాహిత్య అకాడమి నిర్వహిస్తున్న ఈ 'కథ కార్యశాల' నేటి కవులకు, కథా రచయితలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఈ కథ వర్క్ షాప్ ను ఏర్పాటు చేసిన సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారిని అభినందిస్తూ, కథలు రాసే విధానం గురించి తనదైన పద్ధతిలో పలు సూచనలతోసహా పాఠకులకు అర్థమయ్యే రీతిగా వివరించారు. ఈ కార్య క్రమానికి తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి వివిధ రంగాలకు చెందిన సాహి తీవేత్తలు పాల్గొనడమే కాక ప్రత్యేకంగా ఈ కార్యక్రమం కోసమే ముంబై నుండి మరియు ఇతర రాష్ట్రాల నుండి కొందరు కథ రచయితలు రావడం గర్వ కార ణంగా ఉందని వక్తలు అన్నారు. ఉత్సాహవంతులైన వర్తమాన కవులు, రచయి తలతో పాటు పలువురు సాహితీవేత్తలకు, ఈ శిక్షణ తరగతుల కార్య క్రమ ములో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సాహిత్య అకాడమీ కార్యదర్శి "ప్రశంసా పత్రాన్ని" అందజేయడంతో కథా కార్యశాల కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

**Change of Name**

I, Mahmooda Begum, wife of Mohammed Haneef, resident of H.NO. 8-1-402/152 Gulshan Colony, Shaikpet, Hyderabad, TG.Hereby declare that I have changed my name from Mahmooda Begum to Mehmooda Begum. Henceforth, I shall be known as Mehmooda Begum for all official and legal purpose.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No.397 of 2025

Between:
Akella Uma Sankar ... Plaintiffs
And
B. Bhoopal Reddy & others ... Defendants

To:
All Concerned ... Defendant No.2

Please take notice that the above named plaintiff Akella Uma Sankar has filed the above said suit for Declaration of Legal Heirs and Successors of Late Akella Mahalakshmi, in respect of All that the open plot bearing no.772, in survey nos.53 and 55 part, Admeasuring 333 sq. yards, situated at PASUMAMULA VILLAGE, Abdullapurmet Mandal, (Erstwhile Hayathnagar Mandal), Ranga Reddy District and bounded by: NORTH : Plot No.773, SOUTH: 60' wide Road, EAST: Plot No.799, WEST: 33' wide road

That the above case is posted to 19/06/2025, before the above Hon'ble court and if anybody is having any claim over the relief claimed in the suit, they may appear on the above mentioned date, before the above mentioned court at 10:30 A.M, either in person or through counsel and in the absence of any such objection, the Hon'ble court shall proceed further, as per law.

( By Order of the Court )
Sd/- E.VENUGOPAL
K.B.N.RAO, B. SATISH RAJA
Advocates
Flat No.402, Madhavaram Elegance, Phase-IV, C.B.I. Colony, Vanasthalipuram, Hyderabad-70,
Phone: 9848870359
Advocates to Plaintiffs,

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు.బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ సోఫా కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృఎద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృఎద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృఎష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాలనీ అధ్యక్షులు రాజు నాయక్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సుమన్ ,వేణు గోపాల్ రెడ్డి , కృఎష్ణ , హీరియ నాయక్, కలియ నాయక్, శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ సోఫా కాలనీ వాసులు, స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను పురస్కరించుకుని బుధవారం గోషామహల్ నియోజకవర్గంలోని గోషామహల్ డివిజన్ చుడిబజార్‌లోని హుంట్‌వాడి బస్తీలో టి.డి.పి. సీనియర్ నేత కె.డి.దినేష్ ఆధ్వర్యంలో ఏన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ నారాయణ యాదవ్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి,కేక్‌కట్‌చేసి,అందరికి తినిపించి, జయంతి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమశేఖర్,ఉపాధ్యక్షులు ప్రేమ్‌ప్రకాష్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఏ. శివరాజ్,సతేందర్‌సింగ్, సాంబశివ,దామోదర శర్మ, కిషన్‌రావు, సతీష్, ధీరజ్ శర్మ,గౌతమ్ తదివతరులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.డి. దినేష్ మాట్లాడుతూ ఏన్టీఆర్ తెలుగు జాతి ఔన్నత్యాన్ని,తెలుగు భాష ప్రతిష్టను దేశ,విదేశాలకు చాటిచెప్పిన ఘనత కేవలం ఏన్టీఆర్‌కే దక్కుతుందని ఆయన గుర్తుచేశారు.

# పిల్లల కోసం లిల్ డాజిల్ ప్రారంభించిన గ్లో బై కీర్తిలాల్స్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ ఆభరణాల సంస్థ గ్లో బై కీర్తిలాల్స్ పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన లిల్ డాజిల్ అనే సరికొత్త చెవిపోగుల సేకరణను ఆవిష్కరించింది.ఈ ప్రత్యేక కలెక్షన్ గ్లో షోరూముల్లో అందుబాటులో ఉంటుందని కీర్తిలాల్ డైరెక్టర్ సూరజ్ శాంత కుమార్ చెప్పారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి ఐ బ్లడ్ బ్యాంక్ ఎదురుగా ఉన్న గ్లో బై కీర్తిలాల్స్ షోరూమ్‌లో లేదా .. వెబ్ సైట్‌లో ఈ ప్రత్యేకమైన సేకరణ ఇప్పుడు అందుబాటులో ఉందన్నారు.ఇది ప్రీమియం ఆభరణాల శ్రేణికి ఆనందదాయకమైన కొత్త ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. పిల్లల కోసం అత్యంత శ్రద్ధతో, శ్రేయస్సును దృఎష్టిలో ఉంచుకొని రూపొందించబడిన లిల్ డాజిల్ కలెక్షన్, తేలికపాటి, సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆభరణాలతో రూపొందించబడిందన్నారు. ఈ శ్రేణిలో బంగారం, వజ్రాలతో తయారుచేయబడిన అందమైన డిజైన్లు, పుట్టినరోజులు, బహుమతు లివ్వడం లేదా స్కూల్ మొదటి రోజు లాంటి మధురమైన క్షణాలను పురస్కరించుకోవడానికి చాలా అనుకూలంగా ఉంటాయన్నారు.లీల్ 'డాజిల్ కలెక్షన్ ధరలు కేవలం రూ.20,000 నుండి ప్రారంభమవుతాయి అన్నారు. ఈ సొగసైన ఆభరణా లన్నీ గ్లో బై కీర్తిలాల్స్ యొక్క అత్యాధునిక అంతర్గత తయారీ సౌకర్యంలో రూపొందించబడ్డాయన్నారు. ఇవి నాణ్యత, హస్తకళకు అత్యున్నత ప్రమాణాలను కలిగివుంటాయని,లిల్ డాజిల్ ద్వారా గ్లో బై కీర్తిలాల్స్ అందాన్ని పిల్లల స్నేహపూర్వక ఆవిష్కరణను మిళితం చేస్తోందని చెప్పారు.

## ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ పరీక్షలో టాప్ ర్యాంక్ సాధించిన హైదరాబాద్ స్టూడెంట్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: 2024-25 ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ పరీక్షలో హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి టాప్ ర్యాంక్ సాధించాడు. ఇంటర్నేషనల్ కంప్యూటర్ సైన్స్ ఒలింపియాడ్‌లో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌కు చెందిన ఆరో తరగతి విద్యార్థి రిధ్వాన్ దారామ్ మూడో ర్యాంకు సాధించి కాంస్య పతకం, మెరిట్ సర్టిఫికేట్ అందుకున్నాడు. ఈ సంవత్సరం ఎస్ఒఎఫ్ ఒలింపియాడ్ లో హైదరాబాద్‌కు చెందిన 255500 మంది విద్యార్థులతో సహా 70 దేశాలలో సుమారు మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాద్ చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్, యూనిసెంట్ ఇంటర్నేషనల్ స్కూల్, జైన్ హెరిటేజ్ ఏ కేంబ్రిడ్జ్ స్కూల్, సమస్తి ఇంటర్నేషనల్ స్కూల్ తదితర పాఠశాలలకు చెందిన ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నాయి.2024-25 విద్యా సంవత్సరానికి గాను అంతర్జాతీయ ఒలింపియాడ్ విజేతలు, ఉపాధ్యాయులను గుర్తించేందుకు ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఎస్ఓఎఫ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుద్దేశించి గౌరవ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి మాట్లాడుతూ నేటి తరానికి విజ్ఞానంతో పాటు విలువలతో సాధికారత కల్పించడం మన ప్రాథమిక బాధ్యత అన్నారు. విద్యతో పాటు వారికి విలువలు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని, అప్పుడే వారు జాతి నిర్మాతలుగా ఎదగాలన్నారు. విద్యాజ్యోతిని తమలో మోస్తున్న వారు ఎక్కువ కాలం చీకట్లో ఉండలేరని ఆయన అన్నారు. ఈ సంస్థ విద్యార్థుల అభ్యసనను పెంపొందించడానికి శిక్షణా కార్యక్రమాలు, అకడమిక్ క్యాంపులు, ప్రదర్శనలను కూడా నిర్వహిస్తుంది. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, వారికి అంతర్జాతీయ వేదికపై రాణించే అవకాశాలను కల్పించడం ఈ ఫౌండేషన్ లక్ష్యం.ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, భివానీ హర్యానా సీబీఎల్ యూడీన్ డాక్టర్ సతీష్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మ గౌరవం - మహెూన్నత శిఖరం స్వర్గీయ ఎన్టీయార్

### స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃబడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల ఆకలి మంటలు రూపుమాపడం కోసం, బడుగుల్లో రాజకీయ చైతన్యం కోసం నిరంతరం పరితపించి వారిఉన్నతికి కృషి చేసిన స్వర్గీయ న ందమూరి తారక రామారావు తెలుగు వారి ఆత్మ గౌరవం, తెలుగు వారి మహోన్నత శిఖరం అని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్ కుమార్ కొనియాడారు. పేద వారికి కూడు, గూడు, గుడ్డ అందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతు పేదల గుండెల్లో గూడు కట్టుకున్న పేదల పెన్నిది ఎన్టీయార్‌ను ఈ సమాజం ఏనాటికి మరువదన్నారు, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని వనస్థలిపురం పనామా చౌరస్తాలో ఉన్న ఎన్టీయార్ విగ్రహానికి సంజయ్ కుమార్ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## ఏసీపీ శశాంక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నూతనంగా నియమితులైన ఏసీపీ శశాంక్ రెడ్డిని బుధవారం రోజున పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్ కంది శైలజ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కంది నారాయణ.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఘనుడు ఎన్టీఆర్

### ముద్దాపురం కృష్ణాగౌడ్



బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఫతేనగర్ ప్రధాన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి మాజీ కార్పొరేటర్ కృఎషాగౌడ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముద్దాపురం కృఎష్ణాగౌడ్ ఎన్టీఆర్ తెలుగు ప్రజలకే గర్వకారణమని అన్నారు. సినిమా రంగంలో రాజకీయాల ద్వారానే కాకుండా తెలుగు ప్రజలకు ఆయన సేవలు పలు రంగాల్లో విస్తరించాయని అన్నారు. ఉమ్మడి ముఖ్యమంత్రిగా, సామాజిక న్యాయం, పరిపాలన వికేంద్రీకరణ, ప్రజాకేంద్రిత పాలన సంస్కరణలను ప్రవేశపెట్టారన్నారు. గ్రామీణ పేదల ఆత్మగౌరవానికి ఎంతో విలువను తెచ్చారని, తెలుగు వారికి జాతీయస్థాయిలో గుర్తింపును ఇచ్చి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని చాటారని అన్నారు. అంతేకాకుండా కళారంగాలకు బడుగు, బలహీన వర్గాలకు జీవితాంతం సేవ చేశారని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను, ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బీజేపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులను ఆదుకోవాలి

## కూల్చివేతలపై జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన మాధవరం కాంతారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మూసాపేట్ కూడలి నుంచి ఆంజనేయ నగర్ వెళ్లే దారిలో రోడ్డు విస్తరణలో భాగంగా కొన్ని రోజుల క్రితం జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన దుకాణదారులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు కోరారు. బుధవారం బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మూసా పేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తో కలిసి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ... గత 30 ఏండ్ల క్రితం నుంచి రోడ్డు పక్కనే 8 మంది దుకాణదారులు ఇక్కడ వ్యాపారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ దుకాణాలను గతంలో ఎంపిగా ఉన్న బండారు దత్తాత్రేయ , ఎమ్మెల్యే పీజేఆర్ హయాంలో ఎంపీ, ఎమ్మెల్యేల నిధులతో దుకాణ సముదాయాలను నిర్మించడం జరిగిందని అన్నారు. ఎంతో కాలంగా వ్యాపారం చేసుకుంటు జీవిస్తున్న వారిని జీహెచ్ఎంసీ అధికారులు ఎటువంటి సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండానే తొలగించి ఆస్తి నష్టం చేశారని అన్నారు. రోడ్డు విస్తరణ తరువాత మిగులుతున్న రోడ్డు పక్కనే ఉన్న 20 ఫీట్ల స్థలాన్ని బాధిత దుకాణదారులకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఏండ్ల నుండి వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించు కుంటున్న వీధి వ్యాపారుల దుకాణాలను తొలిగించిడం అన్యాయమని అన్నారు.. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఆంజనేయ నగర్ కాలనీలోగల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాలనీవాసులకు ఉపయోగపడేలా పార్కును ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్ కోరగా వారు సానుకూలంగా స్పందించారు.
ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు వినోద్, మల్లేష్, శైలేష్, నర్సింగ్, కృష్ణ, సోమశేఖర్, భగవంత్, గోపి, రాము, సత్యనారాయణ, కిషోర్, సూరిబాబు, ప్రేమ్, సంతోష్, జగదీష్, ప్రశాంత్, శ్రావణ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా విప్లవత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు ఆశా సాధన కోసం యువత ముందుకు సాగవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గంలో శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అన్నారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా వసంత నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తో ఉన్న అనుబంధము గుర్తు చేసుకున్నారు....తెలుగు వారి ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసిన గొప్ప మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అదేవిధంగా రాజకీయంగా విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని అన్నారు. పేద ప్రజల కోసం కిలో 2 రూపాయల పథకం అమలు చేసి నిరుపేదల పాలిట దేవుడు అయ్యారని అన్నారు. క్రమశిక్షణ కు మారుపేరు ఎన్టీఆర్ అనీ ఆయన చూపిన మార్గం లోనే మేము ఇప్పటికీ నడుచుకుంటున్నాం అని అన్నారు... కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు..నాయకులు సాయి బాబు చౌదరి, శ్యామల రాజు, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చుటకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపించాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మి డిమాండ్ చేశారు.
చాకలి ఎస్సీ సాధన సమితి 8వ వార్షికోత్సవ సభ బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు చాకలి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ...స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న తమ బతుకు చిత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో 18 రాష్ట్రాలలో, మూడు కేంద్రపాలింత ప్రాంతాలలో చాకలికి వస్తులు ఎస్సీ జాబితాలో ఉన్నారని. అదేవిధంగా తెలంగాణలో కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ జాబితాలో చేర్చడానికి తన వంతు కృషి చేస్తారని అన్నారు.
సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి హెచ్.రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ అక్కినపల్లి పున్నయ్య, వేదిక ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య,వేదిక నాయకులు నీలం వెంకన్న, ఉపాధ్యక్షులు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులలో నాణ్యతపాటించాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. బుధవారం ఆయన మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ లో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా 9లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కార్పోరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ... నాణ్యత ప్రమాణాలకనుగుణంగా ఈ రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. అదే విధంగా రైల్వే అండర్ పాస్ క్రింది రోడ్డు సైతం బాగు చేయాలని ఆయన అధికారులు, కాంట్రాక్టర్ కు సూచించారు. అవసరమైతే రైల్వే శాఖ కు అనుమతి కోసం లేఖ రాస్తాన ని, జిహెచ్ఎంసి అధికారులు సమన్వయం చేసుకొని పని పూర్తి చేయాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్, రవి, నందు, సునీల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మృగశిర కార్తీ చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వచ్చే నెల 8 న ఉదయం 10 గంటల నుండి మరునాడు 9న 10 గంటల వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నామని బత్తిని గౌడ్స్ కుటుంబ సభ్యు లు తెలిపారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీర్తిశేషులు భత్తిని హరినాథ్ గౌడ్ తనయుడు అమర్నాథ్ గౌడ్ మాట్లాడారు. తమ కుటుంబ సభ్యులు శివ శంకర్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ ,సంతోష్ గౌడ్ ,శివ గౌడ్ లతో కలిసి ఈ చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పర్యవేక్షణలో సంబంధిత ప్రభుత్వ శాఖలు హైదరాబాద్ కలెక్టర్, డీజీపీ, కమిషనర్ ల సమన్వయ సహకారంతో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. దాదాపు రెండు శతాబ్దాలుగా తమ కుటుంబం ఆస్తమా, ఉబ్బసం, దగ్గు, దమ్ము వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు మృగశిర కార్తి ప్రవేశించిన ఘడియల్లో చేప ద్వారా ఓ పదార్థాన్ని రోగి నోట్లో వేస్తామన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి రోగి 4 నుండి 5 సంవత్సరాలు తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో అజిత గుప్త, కైలాస్ కేడియ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలను నిర్వహించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆంధ్రుల అభిమాన సినీ నటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ లో నేడు ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ వ్యవస్థాపకులు కూడా అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలకు ట్రస్టు బోర్డు సభ్యులు నారా బ్రాహ్మణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమంలో హాస్పిటల్ ఆవరణలో ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామరావు, స్వర్గీయ నందమూరి బసవతారకం విగ్రహాలకు ముఖ్య అతిథితో పాటూ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం హాస్పిటలో ఉన్న ఆరోగ్య శ్రీ, చిన్న పిల్లల వార్డులో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి రోగులు, రోగుల బంధువులతో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకొని తదనుగుణంగా హాస్పిటల్ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో నారా బ్రాహ్మణి, ట్రస్టు బోర్డు సభ్యులు, జె యస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్,బీ డా. ఫణి కోటేశ్వర రావు, మెడికల్ సూపర్నింటెండెంట్, డా. సెంధిల్ రాజప్ప, హెడ్, మెడికల్ ఆంకాలజీ విభాగం, డా. కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్ లతో పాటూ పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సూపరిండెంట్ గా డాక్టర్ సంతోష్ బాబు బాధ్యతల స్వీకారోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నూతన సూపరిండెంట్ గా డాక్టర్ సంతోష్ బాబు బాధ్యతలు చేపట్టారు. బుధవారం ప్రస్తుత సూపర్డెంట్ గా పదవీ విరమణ చేస్తున్న డాక్టర్ గుండమ రాజు రాజేంద్రనాథ్ (61) నుంచి ఆర్ఎంఓ సాధన, ఇతర డాక్టర్ల సమక్షంలో పదవి స్వీకార పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు ఇరువురిని ఘనంగా సత్కరించారు. పూల బొకెలతో వరుసగా శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ వేడుకల్లో సూపరిండెంట్ గా పనిచేసిన డాక్టర్ రాజేంద్రనాథ్ సేవలను ఈ సందర్భంగా పలువురు వైద్యులు గుర్తు చేసుకున్నారు. సౌమ్యుడు, మృదుస్వభావి, వివాదరహితుడిగా తన పనితనంతో వైద్యులందరి మన్నలను పొంది విజయవంతంగా ఆసుపత్రి అభివృద్ధికి సేవలందించారని కొనియాడారు. కరోనా లాంటి విపత్తును తన సారద్యంలో జయించి జిల్లా ఆసుపత్రికి అఖండ కీర్తిని తెచ్చారని



వైద్యులు ప్రశంసించారు. అనంతరం నూతన సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిష్టాత్మక ఆసుపత్రికి సూపరిన్డెంట్ గా వైద్య సేవలను అందించే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సేవలను మరింతగా పెంచి ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. వైద్యులు, నర్సింగ్ డిపార్ట్మెంట్, ఇతర ఉద్యోగులందరిని కలుపుకుపోతూ ఆసుపత్రికి మరింత పేరు తెచ్చేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ల హెచ్ ఓ డి వైద్యులు, జూనియర్ వైద్యులు, నర్సింగ్ సూపరిండెంట్స్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రాగం,అధికారులతో కలిసి

# వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో కాలువలు, నీరు నిలిచే ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం పరిశీలించారు. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే బ్రిడ్జి కింద నీరు నిలిచే ప్రాంతాలను బుధవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కలిసి పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు.గోపి చెరువు, చాకలి చెరువుల నుంచి వచ్చే వరదతోపాటు ఎగువ ప్రాంతాల నుంచి వరదలతో ఇబ్బంది ఏర్పడుతోందని జీహెచ్ఎంసీ అధికారులు హైడ్రా కమిషనర్ రంగనాథ్కు వివరించారు. బాక్స్ డ్రైయిన్ పనులు విస్తరించడంతో ఈ ఏడాది కొంత సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. డ్రైన్లలో చెత్త పేరుకుపోకుండా చూడాలని అధికారులను ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే గాంధీ చొరవతో అండర్ బ్రిడ్జి నుంచి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువవచ్చి ముంపు సమస్య పునరావృాఎతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హైడ్రా సంబంధిత అధికారులు, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నటరాజ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిలో వైభవంగా ఎన్టీయార్ జయంతి వేడుకలు

- వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసిన నేలపాటి రామారావు
- వేడుకలకు హాజరై నివాళ్లు అర్పించిన మధు యాష్కి, కార్పోరేటర్ రాగుల, ప్రజాప్రతినిధులు, అభిమానులు
- తెలుగునేల ఉన్నంత వరకు ఎన్టీయార్ చిరస్మరణీయం : మధు యాష్కి
- తెలుగు వారి కీర్తి శిఖరం నందమూరి : నేలపాటి రామారావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలుగు వారి ఆత్మగౌరవం నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని వనస్థలిపురం పనామా చౌరస్తాలో హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో ఎన్టీయార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెకర్టు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, బుడ్డ సత్యనారాయణ, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణమాధవి,, నందమూరి అభిమానులు పాల్గొని ఎన్టీయార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మదు యాష్కి గౌడ్ మాట్లాడుతూ తెలుగునేల ఉన్నంత వరకు ఎన్టీయార్‌ను మార్చిపోలేరన్నారు. నేలపాటి రామారావు మాట్లాడుతూ తెలుగు వారి కీర్తి శిఖరం ఎన్టీయార్ అని, బడుగుల చైతన్య మూర్తిని ఈ సమాజం ఏనాటికి మరువ దన్నారు. పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు అవకాశం కల్పించిన మహనీయుడు నందమూరి అని, తెలుగు వారి ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసిన మహనీయుడు సమాజానికి ఆదర్శమూర్తి అని కొనియాడారు.

# తెలుగు వారి కీర్తి శిఖరం స్వర్గీయ నందమూరి

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించి అన్ని వర్గాల ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సాధించిన తెలుగు వారి కీర్తి శిఖరం స్వర్గీయ నందమూరి తారక రామారావు అని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని కటికరెడ్డి అరవింద్‌రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వనస్థలిపురం పనామా చౌరస్తాలో ఉన్న ఎన్టీయార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా కటికరెడ్డి అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం, తెలుగు వారి కీర్తి నందమూరి అన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీయార్‌ను ఈ సమాజం ఏనాటికి మరువదన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా, నాయకులు మనోజ్‌గౌరిశెట్టి, అనిల్‌కుమార్ చౌదరి, రాఘవేందర్‌రావు మునగాల, ఆనంద్‌రాజ్, రాజునాయిా, రాంబాబు, రషీద్, కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి మహోన్నత శిఖరం ఎన్టీయార్

### టి.డి.పి బిఎన్‌రెడ్డినగర్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలుగు జాతి ఆత్మగౌరవం, తెలుగు జాతి మహోన్నత శిఖరం అన్న నందమూరి తారక రామారావు, అలాంటి మహనీయుని ఆశయ సాధనలో భాగంగా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం నేటి పాలకులు ముందుకు సాగాలని, నందమూరిని స్ఫూర్తిగా తీసుకొని సమ సమాజ స్థాపన కోసం యువత ముందుకు సాగాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని గద్దె విజయ్‌నేత నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వనస్థలిపురం పనామా చౌరస్తాలోని నందమూరి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు పొందూరు వెంకటేశ్వర్‌రావు, గోవర్ధన్‌చౌదరి, కశ్యప్, వెంకటేశ్వర్‌రావు, భాగ్యరాణి, ప్రసాద్ బాబాయ్, సవిత చౌదరి, హజ్రత్ నాయుడు, ఆంజనేయులు, కార్పెంటర్ శ్రీను, కుమార్‌యాదవ్, నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాలనికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టి.డి.పి. సీనియర్ నేత రమేష్ చవాన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః టి.డి.పి. పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జంయతి వేడుకలను పురస్కరించుకుని బుధవారం టి.డి.పి. బహదూర్‌పురా నియోజకవర్గం సీనియర్ నేత రమేష్ చవాన్ ప్రత్యేకంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ చవాన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ చిత్రరంగంనుంచి రాజకీయ రంగంలోకి ప్రవేశించి,తెలుగు జాతి పేరు,ప్రతిష్టలను దేశ,విదేశాలకు చాటిచెప్పిన ఘనత కేవలం ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చేపూరి ఆధ్వర్యంలో బాధితులకు ఆర్థికసాయం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చేపూరి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మున్నూరు కాపు బి. సంతోష్ కుమార్ మరణించినందువల్ల వాళ్ళ కుటుంబానికి నిత్యావసర వస్తువులతో పాటు కొంత ఆర్థిక సహాయం చేసారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు తో చర్చించి మహా సంఘం తరపున సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో చోక నారాయణ, బల్గురి శంకర్, వినోద్ కుమార్, పంతం, సంగీత, మురళి కృష్ణ, పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతిని పురస్కరించుకొని, కేపిహెచ్బి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జే ఎన్ టి యు సర్కిల్ లోని ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేపిహెచ్బి ఫేజ్-3 రమ్య గ్రౌండ్ తెదేపా దిమ్మె వద్ద ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివ సత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల ఉమ, సుబ్బారావు, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, జాస్తి రమాదేవి, రేఖ, ఆదిలక్ష్మి, మదన్మోహన్, కిషోర్ కేతినేని, కే వి ఆర్ చౌదరి, అన్నే శాస్త్రి, చెరుకూరి రవి, ప్రసాద్, అట్లూరి ప్రవీణ్, సాయి కుమార్, వీరమాచనేని సాయి పాల్గొన్నారు.

## కళ్యాణ్ నగర్‌లో అధికారులు, కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ లో బుధవారం కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కళ్యాణ్ నగర్ సిఫీల్ కాలని రోడ్డు సమస్య ను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందిం చిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటా మని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ 95 లక్షలు మంజూరైనాయని, టెండర్ లో ఉంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లక్ష్మ ణ్, డీఈ లౌక్య, కాంగ్రెస్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, కాల నీవాసులు శ్రీమన్నారాయణ, భాస్కర్ రావు, గిరిప్రసాద్, గుండప్ప, లలిత తదితరులు పాల్గొన్నారు

## తెలుగు జాతి గర్వించే మహానేత 'ఎన్టీఆర్

### ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి : టీడీపీ నేతలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగు వారి ఆత్మగౌరవం కాపాడిన మహానేత ఎన్టీఆర్ అని టీడీపీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గం కోఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపిలు అన్నారు. బుధవారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత పద్మశ్రీ, డాక్టర్ నందమూరి తారక రామరావు 102 వ జయంతి సందర్భంగా సఫిల్ గూడ చౌరస్తా, మౌలాలి గాంధీనగర్ లలోని ఎన్టీఆర్ విగ్రహాలకు వారు పూల మాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాలను ఎగుర వేశారు. కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనం తరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ... తెలుగు జాతి గర్వించే మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. సినీరంగంలో ఆయన మకుటం లేని మహారాజు అన్నారు.తన సినిమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చారని తెలిపారు. తెలుగు దేశం పార్టీని స్థాపించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు.అటు నటుడుగా, ఇటు రాజకీయ నాయకుడుగా రెండు రంగా లలో రాణించిన యుగపురుషుడు, కారణజ న్ముడు ఎన్టీఆర్ అని, ఆయన చేసిన సేవల ను గుర్తించి ఇకనైనా ఆయనకు భారత రత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్ల రామకృష్ణ, బిగుళ్ల శ్రీనివాస్, భిక్షపతి గౌడ్, భీమ్ రాజ్, రమేష్, రాజుగౌడ్, నర్సమ్మ, నాగమణి, లలి తా చౌదరి, విశాల, విజయలక్ష్మి, కీసర రవీం దర్, సుమన్, సుధాకర్, శంకర్ రావు, భాస్క రాచారి, లక్ష్మణ్, ఈశ్వర్, యాప్రాల్ కృష్ణ, రాజు, రాజయ్య, సుందర్, దర్శన్, లింగరాజు, శ్రీనివాస్ ఋషి, వెంకటేష్, సైదులు, రాష్ట్ర, డివిజన్ కమిటీ నాయకులు, నాయకురాళ్ళు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజానీకాన్ని జాగృతం చేసిన బహుముఖ ప్రజ్ఞానిధి సురవరం ప్రతాపరెడ్డి



ముషీరాబాద్ మేజర్వన్యూస్ : రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో తెలంగాణను మేల్కొల్పి, తెలుగు ప్రజానీకాన్ని జాగృతం చేసిన బహుముఖ ప్రజ్ఞానిధి సురవరం ప్రతాపరెడ్డి అని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు, సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివా రెడ్డి తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డి 129వ జయంతి సందర్భంగా , ట్యాంక్ బండ్ పై ఉన్న అయన విగ్రహానికి బుధవారం ఆచార్య ఎల్లూరి శివా రెడ్డి, ట్రస్ట్ కార్యదర్శి సురవరం పుష్పలత, తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి, ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి జె. చెన్నయ్య, ట్రస్ట్ సభ్యులు, సురవరం కుటుంబసభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎల్లూరి శివా రెడ్డి మాట్లాడుతూ పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి అని, ఆయన ప్రతిష్టాత్మకమైన గ్రంథం %-%ఆంధ్రుల సాంఘిక చరిత్ర' తెలుగు ప్రజల చరిత్ర తెలిపే మహద్గ్రంథం అని,ఈ గ్రంథం తెలుగువారి వేయి సంవత్సరాల సాంఘిక, కళా సాంస్కృతిక చరిత్ర వివరిస్తుందని అన్నారు. తెలుగులో చరిత్రను ఆధునికత వైపు మళ్ళించడంలో సురవరం ప్రతాపరెడ్డి చారిత్రాత్మకమైన పాత్ర పోషించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి పొందిన తొలి తెలుగు రచయితగా అయన విశేషకీర్తిని ఆర్జించారని చెప్పారు. సురవరం ప్రతాపరెడ్డిని ఇప్పటి వరకు ఎవరూ సరిగా అంచనా వేయలేకపోయారని, ఆయనకు సమాజంలో దక్కాల్సిన స్థానం కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టడం అభినందనీయం అని ఆచార్య ఎల్లూరి శివా రెడ్డి అన్నారు.సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్టు సంయుక్త కార్యదర్శి డా.జె. చెన్నయ్య మాట్లాడుతూ తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి కృషి చేసిన మహనీయుడు సురవరం ప్రతాపరెడ్డి అని కొనియాడారు. తన బహుముఖ ప్రతిభా ప్రజ్ఞతో సాంఘిక చరిత్ర, రాజకీయ ఉద్యమాలు, పత్రికా నిర్వహణ, సాహిత్యం ఇత్యాది అనేక రంగాలలో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసారని గుర్తు చేసారు. నిజాం నిరంకుశ పాలనలో తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఎనలేని కృషిచేశాడని చెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డా. సురవరం కృష్ణవర్ధన్ రెడ్డి, కొండా లక్ష్మికాంత్ రెడ్డి, సురవరం రఘువర్ధన్ రెడ్డి, సురవరం విజయభాస్కర్ రెడ్డి, డా. సురవరం రంగారెడ్డి, కుటుంబసభ్యులు సురవరం అనిల్ కుమార్ రెడ్డి, సురవరం కపిల్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నానని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తెలిపారు. బుధవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జ్యోతినగర్ లో 42 లక్షల రూపా యల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌతం నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ దివ్య జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, కృష్ణ గౌడ్, కిట్టు, సిద్ధి రాములు, నర్సింగ్ రావు, కావలి శ్రీనివాస్, హబీబ్, మల్లేష్, రాజా, కాలనీవాసులు డానియల్, జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చక ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా తీర్మానాలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :అర్చక జే.ఏ.సీ. చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో అర్చక ఉద్యోగుల సంక్షేమార్థం బుధవారం అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ 5 లక్షల ఇన్సూరెన్స్, రూ 4లక్షల నుండి రూ .8 లక్షల గ్రాట్యుటీ పెంపుదల మరియు రూ .10 నుండి 20 వేలు ప్రతినెల పెన్షన్ అర్చక ఉద్యోగులకు అందించాలని సమావేశంలో తీర్మానించి ఆమోదించారు. ఇది దేవాదాయ శాఖ చరిత్రలో ఒక గొప్ప ఘట్టంగా తెలిపారు. దీనికి సహకరించిన ముఖ్య నాయకులందరికీ అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యులుగా కృతజ్ఞతలు తెలిపారు. దేవాదాయశాఖ కమిషనర్ వెంకటేశ్వరరావు , అర్చక వెల్ఫేర్ బోర్డు చైర్మన్ నవీన్ మిట్టల్ , దేవదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్య, రిటైర్డ్ జడ్జి వామన్ రావులకు సభ్యులు ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులైన చిలకమర్రి శ్రావణ కుమార్ ఆచార్యులు, కాండూరి కృష్ణమాచారి, జక్కాపురం నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన ఎన్టీఆర్... సాయిబాబా చౌదరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బడుగు బలహీన వర్గాలనే వర్గవిబేధాలు లేకుండా అందరికి రాజ్యాధికారాన్ని తెచ్చిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని కెపిహెచ్బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సాయిబాబా చౌదరి అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి పురస్కరించుకొని కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని వసంత నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా చౌదరి హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పేద విద్యార్థులకు పుస్తకాలు, పారిశుద్ధ కార్మికులకు టిఫిన్ బాక్స్ డబ్బాలు పంపిణీ చేశారు. అనంతరం సాయిబాబా చౌదరి మాట్లాడుతూ...సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని చాటుతూ ప్రజా క్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయ వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. నేడు అమలులో ఉన్న అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందన్నారు... కిలో బియ్యం రూ/ 2 కే అందించి ప్రజల ఆకలి తీర్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. వృద్ధాప్య పింఛన్లు తెచ్చి వృద్దులకు అండగా నిలించిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంత నగర్ కాలనీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మధు, సత్యనారాయణ, సాంబశివరావు, శ్రీనివాస్ బాబు, పద్మ ,సీత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ముద్ర మంజీరం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : విజయ మాధవి సేవా కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ముద్ర మంజీరం నాట్య వేడుక జరిగింది.విజయ మాధవి విధిసాయిజా ఆధ్వర్యం లో నాట్య వేడుక గొప్పగా జరిగింది.7 గురు గురువుల వారి శిష్యులు నాట్యాంశాలను ప్రదర్శించారు.సుధాకర్ రెడ్డి కిరణ్మయి దీపిక నేహా చందన చైతన్య శ్వేత నాట్య గురువులు పాల్గొన్నారు.అనుప్రసాద్ డా. సుధా జైన్ సుధా నాయుడు రోజా భారతి భార్గవి గొర్తి శ్రీనివాస్ అతిథులుగా పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : జ్యోతి స్వరూపుడు, హరిహరసుతుడు, శక్తిరూపుడైన అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆకాంక్షించారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం 2వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని హరిహర సుతుడు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, నాగార్జున ఆచార్యులు (లాలూ స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలోఎమ్మెల్యే వివేకానంద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ అనతి కాలంలోనే అభివృద్ధి చెందిందన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు భక్తులపై తప్పక ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘూవేంద్ర రావు, రవి కిరణ్, బాలాజీ నాయక్, బొంద్రా దేవి చందు ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, హరి బాబు, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌బీ కాలనీలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



కాప్రా, మేజర్ న్యూస్: మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ల ఎన్టీఆర్ సర్కిల్లో స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 102వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాకతీయ సేవా సమితి ఎన్టీఆర్ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, ఉప్పల్ నియోజకవర్గం టిడిపి నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై ఎన్టీ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్టీఆర్ 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ఆ ఫలాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేశారని కొనియాడారు.హెచ్ బి కాలనీ టిడిపి సీనియర్ నాయకులు వీరభద్రరావు, దళిత రత్న అవార్డు గ్రహీత నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ... సినీ రంగమే కాకుండా రాజకీయ రంగంలోకి ప్రవేశించి ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నారు.ఆయన ఎన్నటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతా రన్నారు. నేడు ఆ మహా నాయకుడి జయంతి వేడుకలు కాకతీయ సేవా సమితి ఎన్టీఆర్ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంత గొప్పగా జరుపుకోవడం అభినందనీయమన్నారు కాకతీయ సేవా సమితి, ఎన్టీఆర్ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో వేలాది మందికి ఎన్టీఆర్ సర్కిల్లో అన్నదానాన్ని నిర్వహించడం గొప్ప కార్యక్రమని అన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలకు ఇప్పటికీ వేల మంది జనం వస్తున్నారంటే, ఆయన మరణించినా నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉన్నాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవ సమితి ఎన్టీఆర్ అన్నదాన ట్రస్ట్ నాయకులు ఉమా మహేశ్వరరావు (చిన్న), టిడిపి సీనియర్ నాయకులు వీరభద్ర రావు అమర్ కుమార్, జిల్లపల్లి యాదగిరి వివిధ పార్టీల ప్రముఖ నాయకులు టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మే 17న ఆర్టీసీ కార్మికుల చలో ఇందిరా పార్క్

- సమస్యల పరిష్కారం కోసం సామూహిక నిరాహార దీక్షలు
- ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి
- ఏజెన్సీల ద్వార ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్, కండక్టర్ల నియామాకాలను ఆపాలి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి డా:సంజీవరెడ్డి భవన్ , ఐఎన్ టీయుసి ఆఫీస్ నారాయణ గూడలో వైస్ చైర్మన్ జి అబ్రహం అధ్యక్షతన బుధవారం రిప్రజెంటేషన్ కమిటీ సమావేశం జరిగింది. సమీక్ష కార్యక్రమంలో కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి,డి.గోపాల్,ఎస్.సాయిరెడ్డి అడిషినల్ ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీలో వెల్ఫేర్ కమిటీలను రద్దుచేసి కార్మిక సంఘాలను అనుమతించాలి,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి,అపాయింటెడ్ డేట్ ప్రకటించాలి, 2021 వేతన సవరణను అమలు చేయాలనే తదితర సమస్యల పరిష్కారానికి మే 6న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసిన సమయంలో ముఖ్యమంత్రి తో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ అట్టి సమస్యలు ఇప్పటి వరకు పరిష్కరించలేదు. సమస్యలు పరిష్కారం చేయకుంటనే ఆర్టీసీ యాజమాన్యం మే 27 నాడు అన్ని డిపోల నుండి వెల్ ఫేర్ కమిటీ సభ్యులతో రాష్ట్ర వ్యాపిత సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఆర్టీసీ కార్మిక వర్గాన్ని రెచ్చగొట్టే చర్యగా ఉందని స్టాఫ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ భావించింది. ఆర్టీసీలో ప్రయివేట్ మ్యాన్ ఫవర్ ఏజెన్సీల ద్వార ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ల,కండక్టర్ల నియామాకాలు చేయడానికి ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారి చేయడాన్ని స్టాఫ్ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఒక సంవత్సరం నుండి ఆర్టీసీలో 3038 పోస్టులకు కొత్త ఉద్యోగ నియామాలకు అనుమతిచ్చామని ఒక వైపు ప్రకటిస్తూ వస్తున్న ప్రభుత్వం దొడ్డి దారిన ఏజెన్సీల ద్వార ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కండక్టర్ల, డ్రైవర్ల నియామాకాల పక్రియను నిలిపి వేయాలని స్టాఫ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు. ఆర్టీసీలో డ్రైవర్ల, కండక్టర్ల నియామాకాలను ఆర్టీసీ అదికారులే చేసేవారు. గత ప్రభుత్వం ఆర్టీసీలో నియామాకాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్



కమీషన్ ద్వార నియమించాలని నిర్ణయించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ లో వివిధ కారణాల వలన పని వత్తిడి వలన ఆర్టీసీ నియామాకాలను చేపట్టడం లో జాప్యం జరుగుచున్నందున ఖాలీగా ఉన్న అన్ని విభాగాలలో ఉద్యోగాలను గతంలో లాగ ఆర్టీసీ యాజమాన్యమే శాశ్వత ప్రాతిపాదికన నియమించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. పై సమస్యల పరిష్కారాని టి జి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి గతంలో రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయం ప్రకారం సమస్యల పరిష్కారానికి జూన్ 17 నాడు ఛలో ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని చేపట్టి సామూహిక నిరాహార దీక్ష చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. మే 17న రాష్ట్ర వ్యాపితంగా అన్ని డిపోల నుండి పెద్ద ఎత్తున హాజరై విజయ వంతం చేయగలనీ ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి పిలుపు ఇచ్చారు.

## అమెరికాకు ప్రత్యామ్నాయాలను పరిశీలించాలి

### టీపీసీసీ సనత్ నగర్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులు అమెరికా దేశానికి ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని టీపీసీసీ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. అమెరికా ప్రభుత్వం వీసా నిబంధనలను కఠినతరం చేసిన విషయమై ఆమె బుధవారం మాట్లాడారు.విద్యార్థులు తప్పనిసరిగా తరగతులకు హాజరు కావాలని,ఆ దేశ వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు.అదే విధంగా అక్కడి చట్టాలను గౌరవించి అందుకు అనుగుణంగా జీవించాలని స్పష్టం చేశారు. అదే విధంగా అమెరికాయేతర దేశాల్లో విద్యా బోధన గురించి కూడా తెలుసుకుని అనువైన చోట విద్యను అభ్యసించే ప్రయత్నం చేయాలన్నారు.తద్వారా సురక్షిత భవిష్యత్తును వేసుకోవాలని, అందుకోసం విద్యార్థులకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

## రూ. 6 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు

### కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పద్మావతి నగర్‌లో 6 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సున్నం చెరువులోమురుగు నీరు కలవకుండా లైన్ డైవర్షన్ కొరకు నూతనంగా 450 ఎమ్ఎమ్ డయా పైప్‌లైన్ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మొగులయ్య, జావిదుద్దీన్, సాజీద్ డాక్టర్, కమల్‌వాసన్, శ్రీనివాస్‌రావు, జితేందర్, యోగి తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్ నూతన ఏసిపిగా సోమ వెంకటరెడ్డి



మలక్‌పేట్, మేజర్‌న్యూస్ : సైదాబాద్ నూతన ఏసిపి గా సోమ వెంకటరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో మెదక్ జిల్లా తూప్రాన్ లో ఎస్ డిపిఓ గా విధులు నిర్వహిస్తున్న ఆయన సైదాబాద్ కు వచ్చారు. ఇక్కడ పని చేసిన వెంకన్న నాయక్ డిజిపి కార్యాలయానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సోమ వెంకటరెడ్డిని సైదాబాద్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, ఎస్సై శివశంకర్ పలువురు ఎస్సైలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ప్రజలు ( బాధితులు ) ధైర్యంగా వచ్చి పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వాలని ఏసీపీ సోమా వెంకట్ రెడ్డి ప్రజలను కోరారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# తెలుగు వారి ఆత్మ గౌరవం ఎన్టీయార్ : వాసు చౌదరి

## ● స్వర్గీయ నందమూరికి నివాళ్లు అర్పించిన బిజెపి నాయకులు ● సామ రంగారెడ్డి, వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃస్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వాసు చౌదరి ఆధ్వర్యంలో వనస్థలిపురం పనామా చౌరస్తాలోని ఎన్టీ రామారావు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సామ రంగారెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొని నందమూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సమాజంలోని బడుగుల అభ్యున్నతి కోసం నందమూరి చేసిన త్యాగాలను వారు గుర్తు చేశారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందాలి అన్న నినాదంతో పేదలకు రెండు రూపాయల కిలో పథకం, మండల్ వ్యవస్థ పథకం, మహిళలకు ఆస్తి హక్కు సౌకర్యాలు కల్పించి అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు ను ఈ సమాజం ఏనాటికి మరువదని ఈ సందర్భంగా వాసు చౌదరి పేర్కొన్నారు. నివాళ్లు అర్పించిన వారిలో బిజెపి నాయకులు తడకమళ్ల విజయ్‌కుమార్, అరుణ్‌జోగి, అశోక్, మధుకర్‌గౌడ్, బగీరథ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో తమ కొత్త స్టోర్‌ను ప్రారంభించిన తనిష్క్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃటాటా సంస్థకు చెందిన భారత దేశపు అతిపెద్ద ఆభరణాల రిటైల్ బ్రాండ్ అయిన తనిష్క్ హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో తమ కొత్త స్టోర్‌ను ప్రారంభించింది. ఈ సరికొత్త స్టోర్‌ను టైటాన్ కంపెనీ లిమిటెడ్ రీజినల్ బిజినెస్ హెడ్ - సౌత్ అజయ్ ద్వివేది ప్రారంభించారు. ఈ స్టోర్ ప్రారంభోత్సవంలో భాగంగా బ్రాండ్ అద్భుతమైన ఆఫర్ ను అందిస్తోంది. దీనిలో భాగంగా కస్టమర్‌లు చేసే ప్రతి కొనగోలుపై ఉచిత బంగారు నాణెం పొందవచ్చు. ఈ ఆఫర్ ను మే 28 వ తేదీ నుండి 31 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా టైటాన్ కంపెనీ లిమిటెడ్ రీజినల్ హెడ్ అజయ్ ద్వివేది మాట్లాడుతూ వనస్థలిపురంలో మా కొత్త స్టోర్‌ను వైభవంగా ప్రారంభించామని, తెలంగాణ రాష్ట్రంలో ఇది 21వ స్టోర్ అని, నగరంలో 18వ స్టోర్ అని అన్నారు. దేశంలో అత్యంత విశ్వసనీయ ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటిగా అసాధారణమైన కస్టమర్ సేవలతో పాటుగా ఆహ్లాదకరమైన షాపింగ్ అనుభవాన్ని అందించడం మా మొదటి ప్రాధాన్యత అని తెలిపారు. అద్భుతమైన పనితనం, నమ్మకాన్ని మా విలువైన కస్టమర్లకు దగ్గరగా తీసుకువస్తున్నామని, వనస్థలిపురం స్టోర్ బంగారం, వజ్రాలు, కుందన్, పోల్కీ, సమకాలీన శైలులు, రోజు వారీ ధరించే ఆభరణాలలో విస్తృత శ్రేణి ప్రాధాన్యతలు సందర్భాలకు అనుగుణంగా తీర్చి దిద్దిన డిజైన్లతో



అద్భుతమైన ఆభరణాల శ్రేణిని ప్రదర్శిస్తుందని తెలిపారు. వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులు తనిష్క్ అత్యంత జాగ్రత్తగా ఎంపిక చేసిన కలెక్షన్‌ను తనిష్క్ యొక్క చక్కదనంతో తమ ప్రత్యేక క్షణాలను వేడుక జరుపుకోవాలని సందర్భంగా సంస్థ ప్రతినిధులు వివరించారు. కార్యక్రమంలో మనోజ్, ముఖేష్ జీ, బిజినెస్ రీజినల్ మేనేజర్ బాషా పాల్గొన్నారు.

## 2025-2026 సంవత్సరంలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తరించడానికి 150 కోట్ల రూపాయాలు కేటాయించిన మలబార్ గ్రూప్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవరల్డ్ హంగర్ డే సందర్భంగా భారత దేశం, జాంబియా దేశాల్లో ప్రతి రోజు 70 వేల బోజనాలు అందజేయాలని, మలబార్ హంగర్ ఫ్రీ వరల్డ్ పథకంలో భాగంగా 2025-26 సంవత్సరంలో 2.50 కోట్ల బోజనాలు ఉచితంగా అందించాలని మలబార్ గ్రూప్ నిర్ణయించింది. హంగర్ ఫ్రీ వరల్డ్ పథకం ప్రారంభించినప్పటి నుండి గత 3 సంవత్సరాలలో 2.5 కోట్ల బోజనాలు నిరుపేదలకు అందించినట్లు గ్రూప్ ప్రతినిధులు తెలిపారు. తమ వార్షిక సి.ఎస్.ఆర్ బడ్జెట్‌లో 60 శాతం నిధులను పేదల ఆకలి తీర్చడం, పేదరికాన్నిర్మూలించడానికి ఉద్దేశించిన కార్యక్రమాల కోసం మలబార్ గ్రూప్ కెటాయించిందని వారన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి చేయాలనే మలబార్ గ్రూప్ నిబద్దతను బలోపేతం చేస్తుందన్నారు. మే 28 2025 న దేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థ, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యొక్క మాతృసంస్థ అయిన మలబార్ గ్రూప్ తన సి.ఎస్.ఆర్ కార్యక్రమాల కోసం 2025-26 సంవత్సరానికి గాను 150 కోట్ల రూపాయలు కెటాయించింది. ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆకలి తీర్చడం, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారిత, పర్యావరణ పరిరక్షణ, పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాల్లో తమ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. బుధవారం న్యూ ఢిల్లీ జనపద్‌లోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో హంగర్ డే ని కూడా గుర్తు చేసుకుంటూ నీతి ఆయోగ్ మాజీ సిఇఓ అండ్ జి 20 షెర్పా డాక్టర్ అమితాబ్ కాంత్ మలబార్ గ్రూప్ యొక్క తదుపరి దశ సిఎస్ఆర్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపి ఆహ్మద్, వైస్ చైర్మన్ కె.పి అబ్దుల్ సలాం, ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆషర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారని ప్రతినిధులు తెలిపారు.

## జూన్5లోపు ప్రతి పాఠశాలలో యూనిఫార్మ్-టెస్ట్-నోట్ బుక్స్‌లు చేరాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జూన్,5వ తేదిలోపు యూనిఫారంలు ,టెస్ట్ ,నోట్,వర్క్ పుస్తకాలను పంపిణీ చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బ ు ,ద ఎా ం ం డి.ఈ.ఓ.,డిప్యూటీ డి.వోలు,అధికారులు, అన్ని మండలాల ఆర్సీవోలు,డి.ఐ.ఓ.లతో యూనిఫారం,టెస్ట్,నోట్ బుక్స్ జిల్లాలోని పాఠశాలలకు ఏంతవరకు చేరాయి అనే అంశంపై జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌నుంచి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలకు జూన్,5లోపు యూనిఫాంలు,టెస్ట్ పుస్తకాలు,నోట్ పుస్తకాలను,వర్క్ పుస్తకాలను పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మెటిరీయల్‌కు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ ఏంట్రీలను త్వరితగతిన పూర్తి చేయాలని,డిప్యూటీ ఐ.ఓ.ఎస్.లు తగిన బాధ్యత తీసుకుని పి.ఆర్.సీ.లుఎం.ఐ.ఎస్.లతో ఏంట్రీలు చేయించాలన్నారు. ట్రైబల్,సోషల్,బి.సి.,మైనార్టీ వెల్ఫేర్‌లతోపాటు పాఠశాలలకు ఇప్పటివరకు ఏంత మేరకు మెటిరియల్ వచ్చింది,ఏంత శాతం పంపిణీ చేసిన వివరాలను అడిగితెలుసుకున్నారు. రోజువారిగా పంపిణీ చేస్తున్న వివరానలు పాఠశాల లాగిన్‌లో ఆప్‌డేట్ చేయాలని, ఇప్పటివరకు పంపిణీ చేయని వారిపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తంచేశారు. వచ్చిన పాఠ్య పుస్తకాలను,యూనిఫారంలో విద్యార్థిని, విద్యార్థులకు తప్పక పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. అధికారులు సమన్వయంతో వ్యవహారించి,నిర్దేశిత సమయంలో పూర్తిస్థాయిలో పంపిణీ చేయుటకు పూర్తి బాధ్యతను తీసుకోవాల న్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో డి.ఈ.ఒ. ఆర్. రోహిణి,విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగోడి పండుగ... 'మహానాడు'

### రాష్ట్ర టిడిపి మాజీ అధ్యక్షుడు హరిక్రిష్ణ



కాప్రా, మేజర్ న్యూస్: మహానాడు అంటేనే తెలుగోడు అని, తెలుగోడి పండుగ మహానాడు అని టీడీపీ ఉప్పల్ నియోజక వర్గం ముఖ్య నాయకులు, రాష్ట్ర టిడిపి మాజీ అధ్యక్షుడు హరిక్రిష్ణ అన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆయన, ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహానాడు పేరు ఎత్తితే గుర్తుకు వచ్చేది తెలుగు దేశం పార్టీ, ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, టి యన్ ఎస్ ఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రవీందర్,మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గడ్డ మీది రాములు యాదవ్, బాల సుబ్రమణ్యం, కోటి, సీనియర్ నేతలు బింగి బిక్షపతి, గౌడ్, గొట్టిపాటి వెంకటేశ్వరరావు, ఉపేందర్, ఉమాశంకర్ గౌడ్, కిషోర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## చర్లపల్లిలో ఘనంగా ఎన్‌టిఆర్ 102వ జయంతి వేడుకలు



కాప్రా మేజర్ న్యూస్: పేదల,బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం అని చర్లపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ టిడిపి ఫౌండర్ సభ్యులు రుదగ్రోని రామచందర్ గౌడ్ అన్నారు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో రాగీరు సత్యనారాయణ గౌడ్ కె ప్రేమ గౌడ్ రాగీరి నాదం కేకే రావు సత్యం యాదవ్ ఉతిష్ణ నందన్ గౌడ్ బాలకృాఎష్ణ గౌడ్ సురేష్ గుప్తా బీరప్ప కే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జై హింద్ యాత్ర, సభ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరగనున్న జై హింద్ యాత్ర, సభ ఏర్పాట్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై హింద్ యాత్ర, సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సభకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వినూత్న ఉత్పాదనలను మార్కెట్లో కి తెచ్చిన వాలెక్సియో,

## బిఎఎస్ఎఫ్ వరి రైతులకు సమగ్ర పరిష్కారాల పోర్టుఫోలియోను అందిస్తోంది




హైదరాబాద్, మేజర్ న్యూస్: బిఎఎస్ఎఫ్ ఇండియా తన ఆధునిక విశ్వ పంట రక్షణ పరిష్కారాల్లో రెండు రకాలు అయిన వాలెక్సియో, కీటకనాశినిని మిబెల్యా శిలీంద్రనాశినిని ప్రారంభించింది. భారతదేశంలో అత్యంత ముఖ్య ఆహార పంట అయిన వరి పంటకు సేవలందిస్తాయి. ఈ రెండు వినూత్న పరిష్కారాల ను ప్రవేశపెట్టడం భారతదేశవు జాతీయ ఆహార భద్రత ఎజెండాకు సహాయపడుతుంది. వరి పంటకు తీవ్ర నష్టం కలిగించే కీటకాలైన దోమ పోటును అదుపుచేయడం పొడ తెగులు లాంటి తెగుళ్ళను నియంత్రించడం ద్వారా వరి రైతులు తమ పంట దిగుబడులను పెంచుకోవడానికి ఈ పరిష్కారాలు సహాయపడతాయి. వార్షిక పంట ఉత్పత్తి 100 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా ఉండటంతో, ప్రపంచంలో వరి పండించే దేశాల్లో భారతదేశం రెండవ స్థానంలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వరి ట్రేడ్లో దాదావు 40 శాతానికి దోహదపడుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల కరవు, తెగుళ్ళు, దోమ పోటు విస్తరణ వల్ల దిగుబడులు అల్పంగా నాణ్యత తక్కువగా ఉంటాయి. వాలెక్సియో అనేది బిఎఎస్ఎఫ్ యొక్క ఆధునిక కీటకనాశిని ఆసియా పసిఫిక్లోని వరి రైతులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలోని వరి పంట వ్యవస్థకు మా దీర్ఘకాలిక నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. మేము దీనిని మొట్టమొదటగా భారతదేశంలో ప్రారంభిస్తున్నందుకు చాలా ఉత్సాహంగా ఉన్నాము. వరి రైతులకు వాళ్ళ పొలాల్లో కీటకాలను అదుపు చేసేందుకు సహాయపడే కొత్త కెమిస్ట్రీ అవసరమనే విషయం మేము తెలుసుకున్నాము కాబట్టి మొట్టమొదటగా భారతదేశంలో ప్రారంభించామని సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ అండ్ సస్టెయినబిలిటి, బిఎఎస్ఎఫ్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్ మార్కో గ్రోజ్డనోవిక్ అన్నారు. క్రియాశీల పదార్థంలో మార్కెట్ ప్రమాణాలకు, నాలుగు రకాల వరి దోమ పోట్ల యొక్క జీవిత దశలన్నిటిపై అద్భుతమైన పనితీరు చూపిస్తుంది. అవశేషాలను సుదీర్ఘ కాలం నియంత్రిస్తుంది అన్నారు .వాలెక్సియోతో శుద్ధి చేసిన వరి ప్లాట్లు బలమైన కాండాన్ని, దట్టమైన గుబురు, అధిక వేరు వెడల్పాటి జెండా ఆకులను చూపించాయి. దీనివల్ల ఎక్కువ మొక్కలు రక్షించబడి రైతులకు అధిక దిగుబడులు అందిస్తాయి. వర్షాకాలంలో వరి రైతులకు అధిక సెలెక్టివిటి అధిక ప్రభావంతో పంటలో తెగుళ్ళను అదువు చేసే ఆధునిక కెమిస్ట్రీ కూడా అవసరమవుతోంది. వరి రైతులకు ఇప్పుడు ద్వివిధ కార్యాచరణ గల ఆధునిక కెమిస్ట్రీ ఉంది, అది వేగంగా చర్య చూపిస్తుంది, వరిలో పొడ తెగులును మురికి కంకులను సుదీర్ఘ కాలం పాటు నియంత్రిస్తుంది. సైమన్ బర్గ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిఎఎస్ఎఫ్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్, ఆసియా–పసిఫిక్ అంటున్నారు, వరి భారతదేశానికి మాత్రమే కాదు, ఆసియా అంతటా కోట్లాదిమంది రైతులకు కీలకమైన పంట. మా వినూత్నమైన ఉత్పాదనలతో, మేము కీటకాలను తెగుళ్ళను సమర్థవంతంగా అదువు చేసి రైతులపై సానుకూల ప్రభావం చూపించగలము. సర్వోత్తమ ప్రయోజనాలతో రైతు సమాజం ముందడుగు వేసేలా చూస్తాము. దేశ వ్యాప్తంగా నేను జరిపిన సంభాషణల్లో, నా పంట దిగుబడి పెరగడానికి లేదా దానికి భద్రత కల్పించడానికి మీరు ఎలా సహాయపడగలరని రైతులు నన్ను అడిగేవారు కాబట్టి ఇది నాకు ముఖ్యమైనది. వాలెక్సియో,కీటకనాశిని మిబెల్యా,శిలీంద్రనాశిని తో, నా టీమ్ నేను రైతులు వినూత్న పథకాలు పొందేలా చేయడానికి బాగా కష్టపడి పని చేశాము. ఈ ఉత్పాదనలు ఈ సంవత్సరం రైతుల పంట దిగుబడులను వాటి నాణ్యతను మెరుగుపరుస్తా యని నాకు తెలుసు అన్నారు గిరిధర్ రానువ, బిజినెస్ డైరెక్టర్, అగ్రికల్చరల్ సొల్యూషన్స్, బిఎఎస్ఎఫ్ ఇండియా, ఈ భూమి మీద అత్యంత కష్టమైన పని చేసే రైతులకు మద్దతు ఇవ్వడానికి కృషి చేస్తున్న సంబంధిత అధికారులకు, శాస్త్రీయ సమాజానికి వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న ఇతరులకు నా ప్రశంసలు అందజేస్తున్నాను. ఈ సీజన్లో వరి నాట్లు ప్రారంభించే సమయానికి, అంటే జూన్ నుంచి సకాలంలో వాలెక్సియో, మిబెల్యా లు సమర్థవంతంగా లభిస్తాయని తెలిపారు.

## బెస్ట్ ట్రెడిషినల్ బ్రేక్ఫాస్ట్ అవార్డు అందుకున్న పూర్ణ టిఫిన్స్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నగరంలోని సినీ ప్రముఖులు, సినీ కార్మికులకు సుపరిచితం అయిన పూర్ణ టిఫిన్స్ను బెస్ట్ ట్రెడిషనల్ బ్రేక్ఫాస్ట్ అవార్డు వరించింది. జూబ్లీహిల్స్లోని దసపల్లా హోటల్లో 10టీవీ ఆధ్వర్యంలో ఫుడ్ ఫ్యూజన్ అవార్డ్స్ 2025 వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణానగర్లోని పూర్ణ టిఫిన్స్ బెస్ట్ ట్రెడిషనల్ బ్రేక్ ఫాస్ట్ కేటగిరిలో ఎంపిక కావడంతో పూర్ణ టిఫిన్స్ అధినేతలకు మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు దర్శకుడు అనిల్ రావిపుడి అవార్డును అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్రావు మాట్లాడుతూ తాము 1994 నుంచి శ్రీకృష్ణానగర్లో పూర్ణ టిఫిన్స్ను నడిపిస్తున్నామని సినీ కార్మికుల నుంచి సినీ ప్రముఖుల వరకు తాము తెలుసునని రుచితో పాటు నాణ్యతతో ఆహార పదార్థాలు అందిస్తున్నందుకు ఈ అవార్డు దక్కడం ఆనందంగా ఉందని వారు అన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో మొక్కలు నాటిన వైద్యులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : యోగ దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ పాలి క్లినిక్(ఆయుర్వేద) కింగ్ కోఠి వారి ఆధ్వర్యంలో కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యులు, రకరకాల మొక్కలు నాటారు. బుధవారం రెండో రోజు కార్యక్రమంలో భాగంగా కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్స్ డాక్టర్ రాజేందర్నాథ్, డాక్టర్ సంతోష్ బాబు, ఆర్ఎంవో సాధన, ఆయుర్వేద సీనియర్ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు దశాబ్ది వేడుకల గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరువుకుంటామని అన్నారు. యోగాతో ఆరోగ్య పెరుగుదలతో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందని అన్నారు. యోగా పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సంధ్య, యోగా ఇన్స్ట్రక్టర్స్ నరేష్, ప్రియాంక, ఇతర స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

# అక్రమ చొరబాటుదరులను పంపివేయండి




ముషీరాబాద్ మేజెట్ న్యూస్ : అక్రమచొరబాటుదారులను వెంటనే వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ భారత్ నేషనలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ధర్నాచౌక్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించటం జరుగింది. మన దేశంలో ఉన్న శరణార్థులకు అక్రమచొరబాటుదారులకు తేడా ఉంది ఏదేశంలో అయినా అతి తక్కువ జనాభా ఉండి వారిని ఆదేశం నుండి వెల్లగొడితేనో లేదా వాళ్లే అక్కడినుండి వచ్చి మరో దేశాన్ని సహాయం కోరితే మానవతా ద్రుఎక్పథంతో వారికి సహాయం చేయడం శరణార్థుల కోసం ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేసి వారికి అండగా ఉండటం ఇది అంతర్జాతీయ మానవహక్కుల పరిరక్షణలో భాగంగా చేస్తాం కానీ భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా ప్రభుత్వం అనుమతి లేకుండా సరిహద్దులు దాటి అక్రమంగా దేశంలో తలదాచుకుంటున్న వారితో దేశ అంతర్గత వ్యవస్థకు ముప్పు పొంచి ఉంది !–వక్తలు పేర్కొన్నారు. సామ క్రిష్ణా రెడ్డి రాంబాబు హైందవి రెడ్డి కే.రాజు ముత్యం రెడ్డి శంకర్ శివ గౌడ్ కరాతే కల్యాణి నవీన్ రెడ్డి గాజుల స్వప్న రవీందర్ గౌడ్ పే రా ల శేఖర్ రెడ్డి – ధర్నా లో పాల్గొన్నారు. ముస్లిం దేశాలు ఇలాంటి అక్రమచొరబాటుదారులను వాళ్ల దేశాలకు అనుమతించవు మన దేశంలో ఉన్న ప్రతిపక్ష కాంగ్రెస్,టీఎంసీ,బీఆర్ఎస్ లాంటి పార్టీలు ఈ అక్రమచొరబాటుదారులకు అండగా ఉంటున్నట్టు మేము భావిస్తున్నాం కెనడా లాంటి దేశాల్లో ఇలా తమదేశంలోకి అక్రమంగా చొరబడే చొరబాటుదారులకు కఠినమైన చట్టాలు అమలు చేస్తున్నారు 5 లక్షల వరకు జరీమానా విధించిన దాఖలాలు ఉన్నాయి – అని హైందవి రెడ్డి పేర్కొన్నారు. మనదేశంలో ఎవరైనా అక్రమంగా చొరబడితే వారికి 3 లక్షల జరిమానా విధిస్తోంది కేంద్ర ప్రభుత్వం అలాంటి వారిపై నిఘా పెట్టడం వారిని వెంటనే అదువులోకి తీసుకుని దర్యాప్తు చేయాలని కేంద్రం ఆదేశించింది ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఆదేశించింది కానీ తెలంగాణలో ఉన్న ప్రభుత్వం వెంటనే స్పందించకపోవడం దారుణం – అని వక్తలు పేర్కొన్నారు. ఈ ధర్నా జాతీయ వాదుల వేదికనిర్వహించింది.

## మొక్కలు నాటిన కార్పొరేటర్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 11వ యోగ డే సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ బి మాధవి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కాంక్రీట్ జంగల్ లో మొక్కలను నాటి సురక్షితముగా పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం కేంద్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తునరు. ప్రతి ఒక్కరు యోగాని జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ నిరంజన్ రెడ్డి ,ఎంఎన్ఓ అశోక్, అలేఖ్య ,యోగ టీచర్ రామ వెంకటలక్ష్మి, భవాని ,ఆశా వర్కర్లు ప్రవీణ, అరుణలత, ఆసియా తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ ఆశయాలను నిజం చేయడమే నిజమైన నివాళి

### – జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: సీనియర్ నటులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎల్.బి నగర్ నియోజకవర్గం వనస్థలిపురం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కొప్పుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను నిజం చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. ఎన్టీఆర్ రాజకీయ రంగంలోకి ప్రవేశించి తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రాంతీయ గౌరవాన్ని పెంపొందించి, సామాన్య ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా పదవిలో ఉన్న సమయంలో పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని గుర్తుకు చేశారు.



# సామూహిక స్ఫూర్తిని నింపిన ముదిత 3.0

## - అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు - ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గీతం వార్షిక ఆనందం, శ్రేయస్సుల వేడుక 'ముదిత 3.0' సామూహిక స్ఫూర్తిని చాటింది. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ ఆతిథ్య విభాగం బుధవారం ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు,సహాయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన, దీర్ఘకాలిక సేవ, గుర్తింపుకు నోచుకోని వారి సేవలను గుర్తించి, వెలుగులోకి తెచ్చి, వారిని అవార్డులతో సత్కరించడంతో పాటు ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనల మేళవింపుగా సాగింది. గత ఏడాదిగా చేపట్టిన కీలకమైన మైలురాళ్ళు, విజయాలను వార్షిక నివేదికలో ఏకరువు పెట్టారు. ఆడియో విజువల్ (ఏవీ), క్యాట్స్, ప్రాజెక్టులు, ఆర్థిక, భద్రత తదితర ఇతర విభాగాలు వేడుకను సజావుగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాయి.

వేడుకలకు మించి, అన్ని విభాగాల మధ్య సహాయ సహకారాల ప్రాముఖ్యతను ముదిత 3.0 గుర్తుచేసింది. ఆయా విభాగాల లక్ష్యాలు, విలువలు, సేవా స్ఫూర్తిని పంచుకోవడం ద్వారా సమన్వయంతో పనిచేసినప్పుడు, అవి గీతం దార్శనికతకు జీవం పోస్తాయన్నారు. నిజాయితీ, కరుణ సంస్కృతిపై ముందుకు సాగే అసాధారణమైన జ్ఞాన ఆధారిత సంస్థగా మార్పు తీసుకురావడం తమ లక్ష్యంగా వారు పేర్కొన్నారు. ముదిత ద్వారా, గీతం దాని విజయాలను మాత్రమే కాకుండా, సహకార సంస్కృతిని, దాని పురోగతిని నడిపించే భాగస్వామ్య ఉద్దేశ్యాన్ని కూడా వేడుకగా జరుపుకుంటుందని తెలిపారు. విశ్వవిద్యాలయం నిరంతర వృద్ధికి దోహదపడే ప్రతి వ్యక్తి యొక్క ఐక్యత, అంకితభావాల ప్రాధాన్యతను ఈ కార్యక్రమం చాటి చెప్పింది. ఈ కార్యక్రమంలో హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.





చాలామంది సిబ్బంది బాగా పనిచేస్తున్నారని, దానిని కొనసాగించాలని సూచించారు. అత్యుత్తంగా సేవలందించిన సిబ్బందికి అవార్డులను ఇచ్చి సత్కరించారు.

ముదిత, కేవలం విజయాల వేడుకగా మాత్రమే కాకుండా, గీతంను ముందుకు నడిపించే ఐక్యత, స్థితిస్థాపకత, భాగస్వామ్య లక్ష్యం యొక్క వేడుకగా ఓ శాశ్వత ముద్రను మిగిల్చింది.

## భారత్‌లో పయనీర్ కార్పొరేషన్ ఆర్ అండ్ డీ కేంద్రం



అమీర్ పేట,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ పయనీర్ కార్పొరేషన్ తమ భారతీయ విభాగం పయనీర్ ఇండియా ఆధ్వర్యంలో నూతన రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది.ఈ విషయమై పయనీర్ కార్పొరేషన్ ప్రెసిడెంట్, సిఇఒ షిరో యహరా మాట్లాడుతూ బెంగళూరులో ఆర్ అండ్ డి సెంటర్ ప్రారంభం తమ ప్రపంచ వృాఎద్ధి వ్యూహంలో ఒక కీలకమైన అడుగును సూచిస్తుందన్నారు. భారతదేశ లోతైన టాలెంట్ పూల్, డైనమిక్ మొబిలిటీ ఎకోసిస్టమ్ అన్ని రకాల వాహనాలకు విజన్, కనెక్టివిటీ, ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అంతటా సృాఎజనాత్మకతను నడిపించడానికి అనువైన స్థావరంగా మలుస్తుందన్నారు.పయనీర్ మొబిలిటీ ఏఐ అండ్ కనెక్టివిటీ కంపెనీ సిఇఒ డాక్టర్ శివ సుబ్రమణియన్ మాట్లాడుతూ భవిష్యత్ మొబిలిటీ సొల్యూషన్స్ అభివృాఎద్ధికి నాయకత్వం వహించడానికి తాము భారతదేశంలో ప్రపంచ స్థాయి ఆర్ అండ్ డి బృాఎందాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. నెక్స్ట్ జనరేషన్ కెమెరా సిస్టమ్స్,డిజిటల్ కాక్ పిట్స్ నుంచి టూ వీలర్ కనెక్టివిటీ,క్లౌడ్ ఆధారిత ప్లాట్ ఫామ్స్ వరకు స్థానిక, అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగా ఉత్పత్తులను రూపొందించేందుకు ఈ సెంటర్ దోహదపడుతుందన్నారు.అనంతరం పయనీర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అనికేత్ కులకర్ణి, ఆర్ అండ్ డి వైస్ ప్రెసిడెంట్ మనీష్ భాసిన్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ హార్డ్ వేర్,సాఫ్ట్ వేర్ పరిష్కారాలతో భారతీయ ఆటోమోటివ్ తయారీదారులకు మద్ధతు ఇవ్వడానికి ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. బెంగళూరులోని అత్యాధునిక సౌకర్యంలో కెమెరా టెస్టింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్,ఎలక్ట్రానిక్స్,సాఫ్ట్వేర్ వాలిడేషన్కు ప్రత్యేక ప్రయోగశాలలు ఉన్నాయన్నారు.అలాగే చురుకైన, క్రాస్-ఫంక్షనల్ ఉత్పత్తి అభివృాఎద్ధిని ప్రోత్సహించడానికి తగిన వసతి కలిగి ఉందని వివరించారు.విస్తరణ వ్యూహంలో భాగంగా ఎంబెడెడ్ సాఫ్ట్వేర్, కంప్యూటర్ విజన్, క్లౌడ్ కనెక్టివిటీ, మొబైల్ ఇంటిగ్రేషన్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్లో ప్రతిభతో సహా భారతదేశంలో విస్తృాఎత శ్రేణి ఇంజనీరింగ్ విభాగాలలో పయనీర్ చురుకుగా నియామకాలు చేస్తోందని ప్రకటించారు. రాబోయే నెలల్లో భారతదేశంలో తన ఆర్ అండ్ డి ఉద్యోగులను గణనీయంగా పెంచాలని కంపెనీ యోచిస్తోందని వెల్లడించారు. ఈ విస్తరణ క్రియేటింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ మొబిలిటీ ఎక్స్ పీరియన్స్ అనే గ్రూప్ విజన్కు అనుగుణంగా ఉంటుందని స్పష్టం చేశారు.

# సుధా రెడ్డి ఆధ్వర్యంలో 'బ్యూటీ విత్ ఏ పర్పస్ గాలా'

**మిస్ వరల్డ్ 2025 యొక్క 108 అంతర్జాతీయ ప్రతినిధులకు హైదరాబాద్‌లోని ఆమె భవనమైన మాన్ అమూర్ ప్యాలెస్ వేదికగా ప్రత్యేక ఆతిథ్యం**



జూబ్లీహిల్స్, మేజర్‌న్యూస్ : పరిశ్రమలో ప్రముఖులు మరియు సేవా కార్యక్రమాల్లో పలు కృషులు చేసిన సుధా రెడ్డి, మిస్ వరల్డ్ 2025 ప్రతినిధులు మరియు మిస్ వరల్డ్ సంస్థ ఛైర్మన్ మరియు సీఈఓ అయిన జూలియా మోర్లే %జదీజు% గారిని స్వాగతించడానికి ఆమె వ్యక్తిగత నివాసమైన "మాన్ అమూర్ ప్యాలెస్" ద్వారాలను తెరిచారు. 108 అంతర్జాతీయ ప్రతినిధులతో కలిసి భారతీయ సంస్కృతి మరియు మానవతా విలువల పట్ల అంకితమైన ప్రత్యేక వేడుకగా ఇది మాన్ అమూర్ ప్యాలెస్‌లో మొదటిసారి జరిగిన ఘనమైన కార్యక్రమం.'బ్యూటీ విత్ ఏ పర్పస్ గాలా' %-% 'మిడ్‌నైట్ పర్ల్స్' థీమ్‌తో తెలంగాణ సంస్కృతి వైభవం, ఆతిథ్య పరంపర మరియు అంతర్జాతీయ మానవతా సేవల పట్ల నిబద్ధతకు శ్రద్ధాపూర్వక నివాళిగా 'మిడ్‌నైట్ పర్ల్స్' థీమ్‌తో ఈ గాలా కార్యక్రమం నిర్వహించబడింది. బంజారాహిల్స్ లోని ఆకట్టుకునే పచ్చదన మధ్య ఉన్న మాన్ అమూర్ ప్యాలెస్ సంప్రదాయ వైభవాన్ని మరియు ఆధునిక శైలిని సమపాళ్లలో మిళితం చేస్తూ భారతీయ కళా సంపదకు అద్దంపట్టేలా మారింది.. వినూత్నమైన విందుబీ అతిథులు రాగానే వారికి భారతీయ వంటకాల ఆధునిక రూపాన్ని ప్రతిబింబించే విశాలమైన 'గ్రేజింగ్ టేబుల్'తో స్వాగతం పలికారు. ఇది విందుగా మాత్రమే కాకుండా, మిస్ వరల్డ్ సంస్థ ప్రతినిధుల ఆత్మసాత లక్ష్యమైన "బ్యూటీ విత్ పర్పస్" ఆవిష్కరణకు అంకితమైన ఒక మానసిక అనుభూతిగా రూపొందించబడింది.

ఆ రాత్రి విందు మెనూ అంతా ఖలీల్ జిబ్రాన్ సూక్తి ం "అందం ముఖంలో కాదు, అది మనసులో వెలిగే కాంతి" ంతో ముడిపడి ఉంది. ఇది భారతీయ వంటకాల్లోని నూతనతను, అంతర్జాతీయ ప్రభావాలను కలిపి ప్రదర్శించగా, ఆసియా వంటకాల విలువను పెంచే విధంగా పాకశాస్త్ర ప్రయోగాలు నిర్వహించారు.

ప్రముఖ వంటకాలు:టెండర్ కొబ్బరి కార్పాచ్చియో %-% పసుపు మిరపకాయ, గొంధరాజ్ డ్రెస్సింగ్ తో, పనీర్ మిల్లె-ఫీయు %-% వాల్‌నట్ మిరప చట్నీ, స్మోక్ మఖానీతో, ల్యాంబ్ కీమా ఘోటాలా, సల్లి క్రిస్ప్, సాఫ్ట్ ఎగ్ పరాటా, కాష్మీరీ జాఫ్రాన్ ఖిచడి %-% గుచ్చి, పియొప్పినో మష్రూమ్, పార్మసన్ సాయిల్ ఆసియా వంటకాల్లో:చార్డ్ మిసో చికెన్ మరియు లీక్స్ యాకిటోరి %-% స్వీట్ సోయా, తోగరాశి పౌడర్‌తో, ట్రూ ఎక్స్ ఓ ఉడాన్ నూడుల్స్ %-% ఎడమామే, స్నో పీస్, ట్రఫుల్ సాస్‌తో,స్మోక్డ్ యెల్లో కరిగా %-% బొప్పాయి, వాటర్ చెస్ట్నట్, బ్లాక్ ఎడమామే రైస్‌త వీటన్నీ ప్రాతినిధ్యంగా ప్రదర్శించబడిన నౌకా ప్రయాణంలా సాగింది ం మెనూలో ప్రతి వంటకం ఒక ప్రత్యేక అనుభూతిని కలిగించేదిగా రూపొందించబడింది.

## నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు.. పట్టించుకోని అధికారులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ముషీరాబాద్ మండల పరిధిలోని బౌద్ధనగర్ లో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు వెలుస్తున్నాయి. నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇరుకు ఇరుకు రోడ్లలో చిన్న చిన్న గదులలో ఇలాంటి పాఠశాలలు వెలుస్తున్నమూలాన చుట్టుపక్కల ఉండే నివాసితులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబందిత విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# క్యాప్‌జెమిని, నాస్కామ్ ఫౌండేషన్ కలయికతో 'ఏఐ ఫర్ స్కిల్లింగ్' ద్వారా యువతకు డిజిటల్ విద్యలో నైపుణ్యం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యువతకు డిజిటల్ విద్యలో నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా క్యాప్‌జెమిని, నాస్కామ్ ఫౌండేషన్ కలయికతో ఏఐ ఫర్ స్కిల్లింగ్ ద్వారా ఏడు వందల మందికి శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ కూడా అందజేశారు. ఈ సందర్భంగా క్యాప్‌జెమిని ఇండియా సీఈఓ అశ్విన్ యార్డీ మాట్లాడుతూ భారతదేశం కృత్రిమ మేధ ఆధారిత భవిష్యత్తు వైపు వేగంగా ముందుకు సాగుతుందన్నారు. కృత్రిమ మేధపై నైపుణ్యం ఉన్న వారికి డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో యువతకు జనరేటివ్ ఏఐ, రోబొటిక్స్, ఫిన్టెక్ వంటి రంగాల్లో ఆధునిక నైపుణ్యాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ శిక్షణ ఢిల్లీ ఎన్సీఆర్, బెంగుళూరులో నిర్వహించామన్నారు. ఇది మొత్తం 200 గంటల శిక్షణ అన్నారు. ఇందులో 140 గంటలకు పైగా టెక్నికల్ ట్రైనింగ్, 60 గంటలకు పైగా సాఫ్ట్ స్కిల్స్ పై ఉంటుందన్నారు. క్యాప్‌జెమిని డిజిటల్ అకాడమీ దేశవ్యాప్తంగా వేలాది మంది యువతకు డిజిటల్ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడంలో ముందుందన్నారు. ఈ సందర్భంగా నాస్కామ్ ఫౌండేషన్ సీఈఓ జ్యోతి శర్మ మాట్లాడుతూ కృత్రిమ మేధ పరిశ్రమలను మాత్రమే కాదని, పని భవిష్యత్తును పునర్నిర్వచిస్తుందని తెలిపారు. భవిష్యత్‌కు అనుగుణమైన నైపుణ్యాలే కాకుండా, కోర్ వర్క్ స్కిల్స్ పై దృష్టి పెట్టడం ద్వారా యువత డిజిటల్ అవకాశాలు స్వీకరించేలా తయారు చేస్తున్నామన్నారు. యువత సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, ఈ శిక్షణలో టెక్నికల్ ట్రైనింగ్ మాత్రమే కాకుండా పరిశ్రమ నిపుణులతో స్పెషల్ సెషన్స్, అభ్యాస సామర్థ్యాన్ని పెంచే మాడ్యూళ్లు, నైపుణ్య అవగాహన కూడా నిర్వహించామన్నారు. అదనంగా కార్పొరేట్ వాలంటీర్ల మార్గ దర్శకత్వం, ఇండస్ట్రీ విజిట్స్ ద్వారా వాస్తవ ప్రపంచాన్ని యువతకు చూపించామన్నారు. మొదటి దశ విజయవంతంగా ముగిసిందన్నారు. రాబోయే దశలో ఈ కార్యక్రమం డీప్ టెక్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ రంగాలపై దృష్టి పెట్టనున్నామని తెలిపారు. దీని దీర్ఘకాలిక లక్ష్యం.. టెక్నాలజీ ఆధారిత ఉద్యోగ అవకాశాలు పెంపొందించడం, సాధికారత కలిగిన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తికి మార్గం సుగమం చేయడం అన్నారు.

# నిజమైన దేశభక్తుడు వీర్ సావర్కర్ : –డాక్టర్ దాసి నాగరాజు



కొంపల్లి, మేజర్ న్యూస్: భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఎన్నో అసాధారణ వ్యక్తిత్వాలు కనిపిస్తాయని, అలాంటి మహానుభావుల్లో వినాయక్ దామోదర్ సావర్కర్ ప్రముఖులని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. బుధవారం సావర్కర్ జయంతిని పురస్కరించుకొని నిజాంపేట్ లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావర్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ వీర్ సావర్కర్ జయంతి దేశమంతటా ఘనంగా నిర్వహించడం అనేది దేశంపై వారి అంకిత భావానికి నిదర్శనం అన్నారు. వీర్ సావర్కర్ 1883 మే 28న మహారాష్ట్రలోని నాశిక్ జిల్లాలో జన్మించారని, చిన్నప్పటి నుంచే దేశభక్తి భావాలు ఆయనలో నాటుకు పోయాయని, యువకుడిగా ఆయన బ్రిటీష్ ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యార్థిగా ఉన్నపుడే అభినవ భారత్ అనే రహస్య విప్లవ సంఘాన్ని స్థాపించారని, 1906లో న్యాయశాస్త్ర అభ్యాసార్థిగా ఇంగ్లాండ్ వెళ్ళిన ఆయన అక్కడ ఇండియా హౌస్ ఉద్యమానికి నాయకత్వం వహించారని, భారత స్వాతంత్ర్యం కోసం రచనలు చేసి, లక్షలాది మంది భారతీయుల్లో స్వాతంత్ర కాంక్షను పురిగొల్పారని తెలిపారు. సావర్కర్ ను బ్రిటిష్ ప్రభుత్వం 1911 లో అరెస్ట్ చేసిందని, అనేక సంవత్సరాలు చిత్ర హింసలకు గురి చేశారన్నారు. జైలులోనే ఆయన స్ఫూర్తి దాయకమైన రచనలు చేసారని, భారత దేశం హిందుత్వ దేశంగా మారాలనేది సావర్కర్ అభిమతమని డాక్టర్ దాసి నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ జి.విజయలక్ష్మి , ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షతన వహిస్తూ డివిజన్ లో ఉన్న సమస్యలపై అధికారులందరితో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి శానిటేషన్, ఎలక్ట్రికల్, ఎస్.ఎన్.డి.పి పనులపై వారి దృష్టికి తీసుకెళ్లారు..ఈ సందర్భంగా వంగ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూచంపాపేట్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ కాలనీ నుండి వంగ శంకరమ్మ గార్డెన్ మరియు ఉదయ నగర్ కాలనీ నుండి సింగిరెడ్డి శివారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ఎస్.ఎన్.డి.పి నిధులతో ప్రారంభించిన వరద నీటి కాలువలు 90 శాతం పూర్తి అయ్యి అసంపూర్తి దశలో ఉన్నాయని వాటికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. జిహెచ్ఎంసి పరిధిలోని సర్కిల్ కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఈ.ఈ, డి.ఈ, ఏ.ఈ వంటి సిబ్బందికి అధిక వేతనాలు పొందుతున్నప్పటికీ వారు చేసే పని మాత్రం శూన్యమని అన్నారు. జిహెచ్ఎంసిలో ఎలక్ట్రికల్ విభాగ సిబ్బందిని వేరే ఇతర డిపార్ట్మెంట్లకు బదిలీ చేసి ఆ విధులను ఇంజనీరింగ్ విభాగానికి అప్పగించాలని కోరారు. చంపాపేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పారిశుద్ధ్య సమస్య జటిలంగా మారిందని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే శానిటేషన్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి డివిజన్లో మాన్సూన్ టీములను అందుబాటులో ఉంచినందుకు ఆయన మేయర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన ఉద్యోగులకు 100% జీతాలు చెల్లింపు..

## సీఎంకు, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన గిరిజన సంఘాలు.



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణా గిరిజన సహకార సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులందరికీ 100%జీతాలు విడుదల చేయడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల గిరిజన ప్రాంతాలలో పనిచేయుచున్న ఉద్యోగులందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ఏర్పాటు తరువాత పూర్తి స్థాయి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల బాధలను సానుభూతితో విని సమస్యను పరిష్కరించిన పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. టీజీజీసిసి కి నిధులను కేటాయించి సంస్థ ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందరం రుణపడి ఉంటామని నాయకులు తెలిపారు.ఉద్యోగుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉండి వారి వేతనాల సమస్య పరిష్కారానికి కృషి చేసిన చైర్మన్ కోట్నాక్ తిరుపతి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఏ శరత్, కు ఉద్యోగులందరి తరువున కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి చేపట్టే ప్రతి కార్యక్రమంలో తమ వంతు పాత్ర నెరవేరుస్తూ గిరిజనుల అభివృద్ధికి పాటు పడతామన్నారు.గిరిజన ఉద్యోగులందరికీ సకాలంలో జీతాలు చెల్లించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వ రంగా సమాఖ్య ప్రధాన కార్యదర్శి జిటి జీవన్ సీఎం, సీతక్క లకు కృతజ్ఞతలు తెలిపారు.

# వర్షపునీరు ఒడిసి పెట్టాలి

## ఇంకుడు గుంతలను పునరుద్దరించిన డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : నీరు ఉంటేనే మనుగడ అని ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎవరిమీద ఆధార పడకుండా ప్రతి ఒక్కరు బాద్యతగా తమకు తామై నడుంబిగించి బాధ్యత తీసుకొని కనీసం తమ చుట్టుపక్కల నీరు చేరే అవకాశమున్న ఖాళీ ప్రదేశంలో ఆపార్టెమెంట్లలో కొత్తగా ఇంకుడు గుంతలను పునరుద్దరించికోవడం ద్వారా నీటిని ఒడిసి పట్టుకొని తద్వారా వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నివారించుకోవాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో బుధవారం వెంగల్‌రావు నగర్ 'ఎ' బ్లాక్ చుట్టూ ఉన్న ఇంకుడు గుంతలను స్థానిక యువత కాలనీ వాసులతో తన స్వంత ఖర్చులతో మరమ్మతులు చేయించి గుంతలో పూరుకుపోయిన బురద, వ్యర్థాలను పూర్తిగా తొలగించి కంకర, యిసుకతో గుంతలో పోసి ఇంకుడు గుంతలను పునరుద్దరించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది లక్ష్మీకాంతరావు, ప్రొఫెసర్ టివి రెడ్డి సాయి, నాగరాజు, భారత్ కుమార్, స్థానిక యువత పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సాయం



కొంపల్లి మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. నిరుపేద విద్యార్థులకు ఆపన్న హస్తముల ఆర్థిక భరోసానిస్తూ అండగా నిలుస్తోంది హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్. బుధవారం విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న పెరుముళ్ళ వెంకటలక్ష్మి సహకారంతో పేద విద్యార్థిని దూసీ హర్షితకి రూ. 10,000 ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ గాజులరామారం పూరి గుడిసెలో నివాసం ఉంటున్న దూసీ శ్రీను అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా పనిచేస్తూ ఇటీవల విడుదలైన టెన్త్ రిజల్ట్ లో 431 మార్కులు సాధించిందని, కుమార్తె ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆ కుటుంబం మా ట్రస్ట్ దృష్టికి వాళ్ల సమస్య వివరించడంతో మేము స్పందించి దాత పి. వెంకటలక్ష్మి సహకారంతో విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. హర్షిత ఉన్నత చదువుల కొరకు రూ. 10,000 చెక్కు రూపంలో అందించడం జరిగిందని, రాబోయే రోజుల్లో హర్షిత చదువుల కోసం ఆర్థికంగా సహాయం అందించడానికి కృషి చేస్తామని తెలియజేసారు.

## మలబార్ గ్రూప్: 'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకంతో ప్రతిరోజూ 70,000 ఉచిత భోజనాలు.




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ డైమండ్స్ మాతృసంస్థ అయిన మలబార్ గ్రూప్, 2025–26 సంవత్సరానికి సామాజిక సేవా కార్యక్రమాల కోసం రూ.150 కోట్లు కేటాయించింది. వరల్డ్ హంగర్ డే సందర్భంగా, భారతదేశం మరియు జాంబియాలో ప్రతిరోజూ 70,000 ఉచిత భోజనాలు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. హంగర్ ఫ్రీ వరల్డ్ పథకం కింద ఈ సంవత్సరం మొత్తం 2.50 కోట్ల భోజనాలు అందించనున్నారు.సి.ఎస్.ఆర్. బడ్జెట్లో 60 శాతం ఆకలి నివారణ, పేదరిక నిర్మూలనకు కేటాయించిన మలబార్, ఇప్పటివరకు 3 ఏళ్లలో 2.5 కోట్ల భోజనాలు పంపిణీ చేసింది. మే 28వ తేదీని వార్షిక సి.ఎస్.ఆర్. దినంగా ప్రకటించిన మలబార్ గ్రూప్, ఆహార భద్రతపై తన కట్టుబాటును వునరుద్ఘాటించింది. సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ల చేతుల మీదుగా రోజుకు 2,100 భోజనాల పంపిణీతో ఈ పథకాన్ని ప్రారంభించారు.మలబార్ గ్రూప్ విద్య, మహిళా సాధికారత, గృహనిర్మాణం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలను విస్తరిస్తోంది. 716 మైక్రో లెర్నింగ్ సెంటర్ల ద్వారా వీధి బాలలకు విద్య అందించడమే కాక, 1.14 లక్షల బాలికలకు స్కాలర్షిప్లు మంజూరు చేయబడాయనీ సంస్థ ప్రతినిదులు తెలిపారు. 'హంగర్ ఫ్రీ వరల్డ్' ప్రాజెక్టు ఐక్యరాజ్యసమితి యొక్క గ్రా–2 లక్ష్యం జీరో హంగర్ ను సాధించేందుకు మలబార్ గ్రూప్ తీసుకున్న శ్రేయస్సైన ప్రయత్నంగా నిలిచిందన్నారు.

## ఘనంగా దామోదర్ వీర్ సావర్కర్ జయంతి వేడుకలు




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః దామోదర్ వీర్ సావర్కర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం కాచిగూడ చౌరస్తాలోని వీర్ సావర్కర్ విగ్రహానికి బి.జె.పి. సీనియర్ నేతలు గోవింద్‌రాఠి,గౌతమ్‌జీ,జి. ఉమా రమేష్ యాదవ్, శైలేందర్ యాదవ్,సంఘ సేవకులు వి. కిషన్ యాదవ్, రాజు పతంగే, విజయ్‌కుమార్,సూర్యప్రకాష్,జి. రమేష్ తదితరులు పాల్గొని వీర్ సావర్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం

## – సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఏర్పుల నర్సింహ



హయత్ నగర్, మేజర్ న్యూస్ః జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందామని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఏర్పుల నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం హయత్ నగర్లో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని రక్షించుకోవాలని, ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, ఈనెల 30న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసు ఎదుట నిర్వహించతలపెట్టిన ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. హయత్ నగర్ మండలంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు రెండు నెలలుగా బిల్లులు రావడం లేదు, కేంద్రంలో బీజేపీ అధికారులకు వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి సౌకర్యాలను గడ్డపారలు, పారలు ఇవ్వడం లేన్నారు. గతంలో మంచినీళ్లకు, గడ్డపార మోనో కు, మేటిలకు, మెడికల్ కిట్టు, ఎండలో టెంటు, మూడు కిలోమీటర్ల దూరం పోతే చార్జీలు, లాంటి సౌకర్యాలు ఇప్పటి ప్రభుత్వం తీసివేసి కుమ్మనలేక పొగ పెట్టే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందన్నారు. రెండు నెలలుగా, ఎర్రటి ఎండలో పనిచేస్తున్న, ఇప్పటివరకు బిల్లులు రాలేదని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకి నాలుగు నెలలుగా జీతాలు లేవు అంటే, బిల్లులు సరిగా రాకుండా మేటీలకు జీతాలు సరిగా ఇవ్వకుండా చేయడం అంటే కూలీలందరూ బిల్లులు సకాలంలో రావట్లేదని విరక్తితో పనులు మానేసే విధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పై సౌకర్యాలు అన్ని కల్పించి పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కి అదనంగా నిధులు కేటాయించి, వందరోజుల పనిని 200 చేస్తూ కొలత పద్ధతి తీసివేసి కూలి ఆరు వందలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని కూలి రేట్లు పని దినాలు పెంచాలని ఈనెల 30వ తారీకు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ఉపాధి కూలీలందరూ అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వర్గాల ముత్యాలు, కూలీలు అనూష సుజాత ఇందిరా పోచమ్మ రాజమణి అనిత, చంద్రకళ ఉన్నారు.

# జమ్మిగడ్డలో...ఎన్టీఆర్‌కు ఘన నివాళి



కాప్రా, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారక రామా రావు 102వ జయంతిని బుధవారం ఏఎస్ రావు నగర్ డివిజన్ లో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లోని ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృాఎద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీటీడీపీ రాష్ట్ర యువ నాయకుడు సాయి నాగార్జున, పసల ప్రసాద్, దూడల సాంబమూర్తి గౌడ్, తెళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# నకిలీ వైద్యులతో జాగ్రత్తగా ఉండండి

## – అంతర్జాతీయ క్రీడాకారిణి, ఉమెన్స్ వెల్నెస్ కోచ్, సామాజిక కార్యకర్త పూర్ణిమ మండవ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: నకిలీ వైద్యులతో వైద్యులు లేకుండా, టెక్నీషియన్లతో అర్హత లేని వాళ్ళతో వైద్యం చేయిస్తున్నారని, ఇటువంటి సంస్థలతో జాగ్రత్తగా ఉండాలని అంతర్జాతీయ క్రీడాకారిణి, ఉమెన్స్ వెల్నెస్ కోచ్, సామాజిక కార్యకర్త పూర్ణిమ మండవ తెలిపారు. ఈ మేరకు సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఆరోగ్యం' సేవా రంగంలో ఉందన్నారు. ఈ రంగంలో ఉన్న వారు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. కానీ దీనిని వ్యాపారమయం చేశారన్నారు. ఈ రంగంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలు మెడికల్ మాఫీయాగా అభివర్ణిస్తున్నారని చెప్పారు. కొంత మంది వ్యక్తులు, సంస్థల వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. వీళ్ల అత్యాశతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. నకిలీ వైద్యలపై గత కొద్ది రోజులుగా పోరాటం చేస్తున్నామన్నారు. అందులో భాగమే హెచ్పీ క్లినిక్ సమస్య కూడా అన్నారు. ఆ క్లినిక్లో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నించామన్నారు. నెలన్నర తర్వాత వాస్తవాన్ని అర్థం చేసుకున్నారన్నారు. ఈ వ్యవధిలో అవకతవకలు సరి చేసుకున్నారని చెప్పారు. క్షమాపణలు చెప్తే బిజినెస్ దెబ్బతింటుందని తెలిపారన్నారు. అయితే, ఈ సమస్యతో బిజినెస్ దెబ్బతినడంతో సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇతర సంస్థలు కూడా ఒక్కసారి ఆలోచించాలన్నారు. ప్రజారోగ్యంతో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాకాకుండా, మాపై బురద జల్లడం ద్వారా మంచి వారవుతారనుకోవడం పొరపాటు అన్నారు. కోర్టులకు, పోలీసు స్టేషన్లకు వెళ్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. న్యాయపరంగా మీకు ఎంత హక్కు ఉందో మాకు కూడా అంతే హక్కు ఉందని గుర్తించుకోవాలన్నారు. చర్మం, జుట్టు, వెల్నెస్ రంగంలో జరుగుతున్న నకిలీ వైద్యులు, అర్హత లేని టెక్నీషియన్ల ద్వారా చికిత్సలు జరగడం సరికాదన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడమే మా బాధ్యత అన్నారు. నకిలీ డాక్టరేట్ లు కొనుగోలు చేసి, వాటిని వాడుతూ ప్రజలను మోసం చేస్తున్న పరిస్థితులను ఇప్పటికే సామాజిక మాధ్యమాలలో బయటపెట్టామన్నారు. అర్హత లేని వ్యక్తులు 'డాక్టర్' అనే బిరుదు ధరించి, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. మా పోరాటం తర్వాత డాక్టర్ అనే పదాన్ని తీసివేయడం, అర్హత గల వైద్యులను నియమించడం జరిగిందన్నారు. ప్రముఖ నటుడు అలీని కూడా తప్పుదారి పట్టించిన ఘటన చూశామన్నారు. ప్రింట్ మీడియా, వీడియోల్లో డాక్టర్ హర్షిత అని పేర్కొనడం, కానీ ఎటువంటి స్పష్టీకరణ లేదన్నారు. డాక్టర్లు లేనప్పుడు టెక్నీషియన్లు చికిత్సలు నిర్వహించినట్లు క్లయింట్లు అనేక ఫిర్యాదు ఇచ్చారన్నారు. అసత్య ప్రచారం చేయడం, మానసికంగా బాధించడం వంటి చర్యల ద్వారా నిజం మాట్లాడే వారిని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. సోషల్ మీడియా ప్రభావితులతో ట్రోల్ చేయడం అన్యాయమన్నారు. పూర్ణిమ మండవ 'పూర్ణిమ మండవ' అంతర్జాతీయ క్రీడాకారిణి, మహిళల వెల్నెస్ కోచ్. క్రీడా, ఫిట్నెస్ రంగంలో ఆమెకు 30 ఎళ్లకు పైగా అనుభవం ఉంది. అందులో 15 ఏళ్ల నుంచి మహిళల వెల్నెస్పై పని చేస్తున్నారు. బాల్యం నుంచి పూర్ణిమ అనేక క్రీడలలో చురుకుగా పాల్గొనే వారు. వాలీబాల్, ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెటిక్స్లో ప్రతిభను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తరఫున బాస్కెట్బాల్ పోటీల్లో పాల్గొన్నారు. రాష్ట్ర బృాఎందాలకు కెప్టెన్గా సేవలందించారు. నెట్బాల్లో భారత్ జాతీయ జట్టులో కూడా ప్రాతినిధ్యం వహించారు. వాలీబాల్, అథ్లెటిక్స్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక విజయాలు సాధించారు.

# చేనేత కార్మికుల సంపర్క కార్యక్రమం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః అహల్యాబాయ్ హోల్కర్ 300వ జయంతి ఉత్సవాలలో భాగంగా ఉత్సవాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చేనేత కార్మికుల సంపర్క కార్యక్రమం హయత్ నగర్ బొమ్మల గుడి ప్రాంతంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చేనేత కార్మికుల గృాఎహాలను సందర్శించి, వారు మగ్గాలతో పని చేస్తున్న విధానాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అప్పట్లో అహల్యాబాయ్ పద్మశాలీల కులవృాఎత్తిని అభివృాఎద్ధి దిశగా ఎలా ప్రోత్సహించారో గుర్తు చేస్తూ, నేతన్నలకు చిరు సన్మానం నిర్వహించి, ఆమె జీవితం గురించి వివరించడంతోపాటు ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అహల్యాబాయ్ హోల్కర్ జీవితం సామాజిక సమానత్వానికి, వృాఎత్తి గౌరవానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. చేనేత వంటి సంప్రదాయ వృాఎత్తులను ఆమె ప్రోత్సహించిన విధానం నేటికీ ప్రేరణగా నిలుస్తోందని చెప్పారు. ఈ వారసత్వాన్ని కొనసాగించటం మన బాధ్యత అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా జయంతి వేడుకల కో–కన్వీనర్ నందికొండ గీతా రెడ్డి, బొమ్మ రఘురాం నేత, మహిళా మోర్చా నాయకులు, బీజేపీ నాయకులు, స్థానిక చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిష్యం పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః జ్యోతిష్యం పేరుతో ఓ మహిళను మోసగించిన వ్యక్తిని బుధవారం నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్లోని జైపురి కాలనీలో శ్రీను అనే వ్యక్తం జ్యోతిష్యాలయం నడుపుతున్నాడు. ఈ క్రమంలో ఓ మహిళను పూజల మేరుతో మోసం చేశాడు. ఆమె దగ్గర నుంచి బంగారు నల్లపూసల గొలుసు తీసుకున్నాడు. దీంతో సదరు మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సీఐ సూర్య నాయక్ ఆధ్వర్యంలో నిందితుడిని పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి బంగారు నల్లపూసల దండను రికవరీ చేశారు. కేసును ఛేదించిన పోలీసులను ఎల్బీనగర్ ఏసీపీ అభినందించారు.

# వ్యక్తి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః డ్యూటీకి అని చెప్పి వెళ్లిన ఆర్టీసీ డ్రైవర్ అదృాఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్లో నివాసం ఉంటున్న తిరుమలేశ్ ముషీరాబాద్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్గా పని చేస్తున్నాడు. రోజూ మాదిరిగానే ఈనెల 12న తెల్లవారుజామున డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో బంధువులు, అతడు ఉద్యోగం చేసే ముషీరాబాద్ డిపో వద్ద, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు....

# ఫిర్యాదులకు వెంటనే స్పందించాలి

●రాచకొండ సీపీ సుధీర్ బాబు ● నేర దర్యాప్తులో విచారణ అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి ● పెండింగ్లో ఉన్న మొత్తం యూఐ కేసులను పరిష్కరించాలి ● వర్టికల్స్, డయల్ 100 వాటిపై ప్రత్యేక రివ్యూ చేయాలి ● బక్రీద్ సందర్భంగా భారీ బందోబస్తు




హయత్ నగర్, మేజర్ న్యూస్ః పోలీసులు ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని రాచకొండ సీపీ సుధీర్బాబు సూచించారు. బుధవారం ఆయన రాచకొండ పోలీస్ కమిషనరేట్ నేరడ్మెట్లో మల్కాజిగిరి, ఎల్బీనగర్, మహేశ్వరం, యాదాద్రి భువనగిరి జోన్ల డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, సీఐలతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ శాంతిభద్రతలు, నేర దర్యాప్తులకు సంబంధించిన కీలక అంశాలపై పనితీరు, పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్లో ఉన్న మొత్తం యూఐ కేసులను త్వరగా పరిష్కరించడం, నేర నివారణ వ్యూహాలపై సమగ్ర విషయాలను ఆరా తీశారు. దర్యాప్తు సమగ్రవంతంగా జరిగే విధంగా, నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని, వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. బ్లూ కోల్ట్, డయల్ 100 మీద ప్రతిరోజు రివ్యూ చేసుకోవాలని సూచించారు. కేసులు, కౌంటర్ కేసులలో అసలు నిందితులను ఎలా గుర్తించాలి? అట్టి కేసుల విచారణను ఎలా చేపట్టాలి మరియు బాధితులకు ఎలా న్యాయం చేయాలి అనే విషయాలను చాలా నిర్మాణాత్మకంగా వివరించారు. రానున్న బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పెట్రోలింగ్, చెక్ పోస్టుల వద్ద భారీ బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పీవీ పద్మజా, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, భువనగిరి డీసీపీ అక్షన్ష్ యాదవ్, డీసీపీ మహేశ్వరం సునీతా రెడ్డి, డీసీపీ ఎస్బి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

## టిజిఐసిసిసిలో ఆర్టీఏ డేటా బేస్ అనుసంధానంపై ప్రత్యేక సమావేశం నిర్వహించిన కమలాసన్‌రెడ్డి–సురేంద్ర మోహన్‌లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో బుధవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ట్రాఫిక్ నిబంధనల అమలులో సమాచారం వెంటనే అందుబాటులో ఉండేలా చూడటమే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం టి.జి.ఐసిసిసి డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర రవాణా కమీషనర్ సురేంద్ర మోహన్‌ల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేకంగా చలాన్ వేసే సమయంలోనే వాహనానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు పి.యు.సి.,సర్టిఫికేట్,భీమా,రిజిస్ట్రేషన్ సమాచారం వంటివి సిస్టమ్‌లో వెంటనే కనిపిస్తాయని, ఇలా సమాచారం నేరుగా ,వెంటనే అందుబాటులో ఉండడంవల్ల, ట్రాఫిక్ పోలీసులు సులభంగా పని చే సేందుకు ఎంతో వీలుకలుగుతుందని రవాణా శాఖ కమీషనర్ తెలిపారు. చేతితో వివరాలు తనిఖీ చేసే భారం తగ్గుముఖం పడుతుందని,ఆర్టీఏ డేటాబేస్‌నుంచి సరైన,అప్‌డేట్ చేయబడిన సమాచారం ఆధారంగానే చలాన్‌లు జారీ అవుతాయన్నారు. ఈ కొత్త ఆటోమెటిక్ చలాన్ విధానాన్ని అమలు చేయడానికి ప్రత్యేక బృందాన్ని పంపుతామని ఆయన తగిన హామీ ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కింద ఉన్న ముఖ్యమైన పనుల గురించికూడ ప్రత్యేకంగా చర్చించారు. ఆటో మెటిక్ నంబర్ ప్లేట్లను గుర్తించే వ్యవస్థ,పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్‌వెరియబుల్ మెసేజ్ డిస్ప్లే బోర్డులు ఉన్నాయని,ప్రస్తుతం టిజిఐసిసిసి ఉపయోగిస్తున్న కెమెరాల రకాలు,వాటి సాంకేతిక వివరాలు, వీడియో విశ్లేషణ, సామర్థ్యాలనుకూడా పరిశీలించారు. ఈ సమావేశం ముగింపులో ఆర్టీఏ వ్యవస్తను టిజిఐసిసిసి మౌళిక సదుపాయాలతో అనుసంధానించడం ఎంతవరకు సాధ్యమో అంచనా వేయడానికి ఒక ప్రత్యేక సాంకేతిక బృందాన్ని నియమించాలని తగిన నిర్ణయం తీసుకున్నారు. ఈ బృందం రెండు వ్యవస్థల మధ్య తగిన అనుకూలత,డేటా మార్పిడి పద్ధతులు,ఇతర సాంకేతిక అవసరాలను పరిశీలించి సాఫీగా, సమర్థవంతంగా అనుసంధానం జరిగేలా చూస్తుంది.

## నాపై అక్రమ కేసులు బనాయించి కుట్రపన్నుతున్నారు–నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తనమీద కక్ష పూరితంగా కొంత మందికల్సి తనమీద అక్రమ కేసులు బనాయిస్తున్నారని,అయినా తాను ఏమాత్రం భయపడనని,తనపై న్యాయ విచారణ జరిపించాలని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కొండూరు గంగాధర్ సవాల్ చేశారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండూరు గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ తాను ఏవరిని మోసం చేయలేదని,ఇలాంటి అక్రమ పట్టాలు ఇవ్వలేదని,కావాలనుకుంటే తనపై న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది కావాలనే తనమీద ఓర్వలేక,తనను అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రపన్నుతున్నారని,తాను వారి కుట్రలు,కుతంత్రాలకు భయపడేదిలేదని, తానుమాత్రం న్యాయపరంగానే పోరాటం చేస్తున్నానని,ఎప్పటికి న్యాయమే గెలుస్తుందని ఆయన ధీమాను వ్యక్తంచేశారు.

# విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం : పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద, మద్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంతడ్డి చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా రూ.200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గనికి అవకాశం లభించిందని, అడగగానే రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కొరకు బడ్జెట్ కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నా తరవున నియోజకవర్గ ప్రజానీకం తరవున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం విద్యారంగ అభివృా ఎద్ధిలో ఇది ఒక కీలక మైలురాయని, పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందని, ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికిప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ పాఠశాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను పొందుతారని, ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృాఎద్ధికి బలమైన వునాది కానుందని అన్నారు.

## పేద విద్యార్థికి తేజమైనాయుడు ఆర్థిక సహాయం






అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని లయన్స్‌క్లబ్ బంజారాహిల్స్ జోన్ చైర్మన్ కెల్లా వెంకట్రావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్‌కు చెందిన చిన్నారి తేజమై నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఐడీపీఎల్, గాంధీనగర్, పంచశీల కాలనీ ప్రగతీ హైస్కూల్‌లో విశాల్ 9వ తరగతి చదువుతూ ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్నాడు. విద్యార్థికి తాను దాచుకున్న కిడ్డీ బ్యాంకులో దాసుకున్న 25 వేల రూపాయలను తన పుట్టిన రోజు సందర్భంగా సంవత్సరం ఫీజును పాఠశాల యజమాన్యం, లయన్స్‌క్లబ్ ప్రతినిధుల సమక్ష్యంలో పాఠశాల యజమాన్యానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, లయన్స్‌క్లబ్ గవర్నర్ డాక్టర్ మహేందర్‌రెడ్డి, ప్రెసిడెంట్ కైలాస్, సభ్యులు కృష్ణయ్య, దామోదర్, రమేష్‌నాయుడు శ్రీలత, సౌజన్య వాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందిగా చేపట్టాలి– స్పెషల్ చీఫ్ సెక్రెటరి వికాస్‌రాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూన్ 2వ తేదిన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పూర్తి ఏర్పాట్లను ఎంతో పకడ్బందిగా చేపట్టాలని స్పెషల్ చీఫ్ సెక్రెటరి వికాస్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో చేపట్టిన ఏర్పాట్లను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నందున ఏర్పాట్లుకూడ ఎంతో పకడ్బందిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్,వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ డి.జి.పి. సంజయ్‌కుమార్ జైన్,అనిల్‌కుమార్,అడిషనల్ డి.జి.పి.,నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్,బల్దియా కమీషనర్ ఆర్.వి.కర్ణన్,జల మండలి ఎం.డి. అశోక్‌రెడ్డి, సి.హెచ్. శివ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# వీధి దీపాల నిర్వహణకు కొత్త టెండర్‌కు స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవ ఆమోదం




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఎల్ఈడి వీధి దీపాల నిర్వహణ పై మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం సాయంత్రం జి హెచ్ ఎం సి హెడ్ ఆఫీస్ లో జరిగింది

ఈ సమావేశంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్ ,హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, వెంకన్న అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ వేణుగోపాల్ రెడ్డి స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, డా.ఆయేషా హుమేరా, మహమ్మద్ సలీం, మహాలక్ష్మి రామన్ గౌడ్ సి.ఎన్.రెడ్డి, ఎం.డి బాబా ఫసియుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెల్లడి

ఈ సందర్భంగా ఎల్ఈడి వీధి దీపాల నిర్వహణ కోసం ఎం/ఎస్ ఈఈఎస్ ఎల్ తో ఉన్న ఒప్పందం గడువు ముగియడంతో, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం భవిష్యత్తులో ఆప్షన్ (1) సవరించిన నిబంధనల కింద/ఎస్ ఈఈఎస్ ఎల్ తో ఒప్పందాన్ని పునరుద్ధరించడం లేదా ఎంపిక (2) సమగ్ర ఆపరేషన్ మరియు నిర్వహణ ఒప్పందం కోసం పారదర్శక ప్రక్రియ ద్వారా కొత్త ఏజెన్సీని ఎంచుకోవడానికి కొత్త టెండర్లను పిలవడం కోసం స్టాండింగ్ కమిటీ ముందు రెండు కీలక ప్రతిపాదనాలు చేశారు. ఈఈఎస్ ఎల్నిర్వహణ యొక్క లోపాలను మరియు కొత్త ప్రతిపాదిత టెండర్ నిబంధనలు మరియు షరతులను ఎలక్ట్రికాల్ వేణుగోపాల్ రెడ్డి వివరించారు ఇవి ఈ ఈ ఎస్ ఎల్ నిర్వహణలోని అన్ని లోపాలను కవర్ చేస్తాయి, ఇవి ఇప్పటికే ఉన్న లైట్ల దశల వారీగా భర్తీ చేయడం మరియు కొత్త ఎల్ఈడివీధి దీపాలు, సి సి ఎం ఎస్ బాక్స్ లు సంస్థాపన మరియు సంబంధిత మౌలిక సదుపాయాల సమగ్ర నిర్వహణను కూడా కవర్ చేస్తాయి.ఎల్ఈడి వీధి దీపాల సమగ్ర నిర్వహణ కోసం కొత్త టెండర్లను పిలవడానికి స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది అదే సమయంలో టెండర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు వీధి దీపాల నిర్వహణను చేపట్టడానికి అన్ని ఏర్పాట్లను వీధి లైట్ కొనుగోలు మరమ్మతులను జోనల్ కమిషనర్ల ద్వారా చేపట్టాలని మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి వివరించారు పలువురు సభ్యులు అడిగిన సందేహాలను కమీషనర్ ఆర్ వి కర్ణన్, మేయర్ గద్వాల విజయలక్ష్మి నివృాఎత్తి చేశారు. దాంతో స్టాండింగ్ కమిటీ సభ్యులు కొత్త టెండర్ పిలవడానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

# తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు అని పిఎసి చైర్మన్ ఆర్కెపూడి గాంధీ అన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ 100 ఫీట్ రోడ్డు లో త్రివేణి సర్కిల్ లో నందమూరి తారక రామారావు విగ్రహాని కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు, రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ గారు తో కలిసి ఆరెకపూడి గాంధీ హాజరై ఆయన విగ్రహానికి పూలమాల విషయం నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కుల,మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందన్నారు. రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం గా ముందుకు వెళ్లారని అన్నారు. తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అని కొనియాడారు. అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన పరిపాలన దక్షకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు.ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి , స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో విగ్రహానికి కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాస రావు తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ హాజరై ఆయన విగ్రహానికి పూలమాలసి నివాళు లర్పించారు.

# వరి రైతులకు నూతన ఆయుధాలు బిఎఎస్ఎఫ్ నుంచి వాలెక్సియో, మిబెల్యా



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు వరి రైతులకు మరింత సురక్షితమైన, అధిక దిగుబడులు అందించే లక్ష్యంతో బిఎఎస్ఎఫ్ కంపెనీ రెండు నూతన పంట రక్షణ ఉత్పత్తులను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. వాటిలో వాలెక్సియోఎ అనే కీటకనాశినిని, మిబెల్యాఎ అనే శిలీంధ్రనాశినిని ప్రకటించింది.

ప్రపంచంలోనే మొట్టమొదటిసారి బిఎఎస్ఎఫ్ రూపొందించిన ప్రెక్సియోఎ యాక్టివ్తో కూడిన వాలెక్సియోఎ, వరి పంటలలో ప్రబలంగా కనబడే దోమపోటు వంటి హానికర కీటకాలను సమర్థవంతంగా నియంత్రించనుంది. ఈ కీటకనాశిని వలన వేరుల శక్తివృాఎద్ధి, కాండాల బలపాటు, ఆకుల వెడల్పు వంటి లక్షణాలు పెరుగుతాయని పరిశోధనల్లో వెల్లడైంది.

వేరే ఒక ప్రాధాన్యత గల ఉత్పత్తిగా మిబెల్యాఎను బిఎఎస్ఎఫ్ ప్రవేశపెట్టింది. ఇందులో ఉన్న రెవిసోల్ఎ మరియు జెమియంఎ అనే క్రియాశీల పదార్థాలు పొడ తెగులు, మురికికంకు వంటి శిలీంధ్ర వ్యాధుల్ని నియంత్రించగల సామర్థ్యం కలిగి ఉన్నాయి. దీనివల్ల రైతులు నాణ్యమైన వరి దిగుబడులను పొందవచ్చు.

బిఎఎస్ఎఫ్ గ్లోబల్ మార్కెటింగ్ అధికారి మార్కో గ్రోజ్డనోవిక్ మాట్లాడుతూ, వాలెక్సియోఎతో రైతులకు కీటకాలపై పోరాటంలో కొత్త ఆయుధం అందిస్తున్నాం. ఇది నాలుగు రకాల దోమపోటుల అన్ని దశలపైనా ప్రభావాన్ని చూపుతుంది అన్నారు.ఇక బిఎఎస్ఎఫ్ ఇండియా బిజినెస్ డైరెక్టర్ గిరిధర్ రానువ తెలిపారు, ఈ ఉత్పత్తులు రైతుల పంట భద్రతను బలపరుస్తాయి. రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా అవి రూపొందించబడ్డాయి అని పేర్కొన్నారు.

ప్రపంచంలో రెండవ అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా ఉన్న భారత్లో, వర్షాభావాలు, తెగుళ్లు, వాతావరణ మార్పులతో పంటలు తీవ్రంగా ప్రభావితమవుతున్న నేపథ్యంలో, ఈ రెండు ఉత్పత్తులు రైతులకు భరోసాగా నిలుస్తున్నాయి.

వర్షాకాలం ప్రారంభానికి ముందే మార్కెట్లో అందుబాటులోకి రానున్న వాలెక్సియోఎ మరియు మిబెల్యాఎలు, ఈ ఏడాది రైతుల పంటలకు రక్షణ కల్పించడమే కాకుండా, దేశీయ ఆహార భద్రతకు దోహదపడనున్నట్లు బిఎఎస్ఎఫ్ ప్రతినిధులు తెలిపారు.

# హైదరాబాద్‌లో జూన్ 6-8 వరకు భారత్‌లో మొదటి జాతీయ పేపర్ ఎక్స్‌పో

బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : భారతదేశంలో తొలిసారిగా జాతీయ పేపర్ ఎక్స్పో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జూన్ 6 నుంచి 8వ తేదీ వరకు జరగనుంది. పాపైరస్ ఎక్స్పో ఎల్ఎల్పీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ ఎక్స్పో కాగిత వినియోగాన్ని ప్రోత్సహించడం, పర్యావరణహిత ఆవిష్కరణలను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. 100కు పైగా జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శకులు పేపర్ తయారీ, ప్యాకేజింగ్, రీసైక్లింగ్ రంగాల్లో తాజా ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ మద్దతు ఉంది. 15,000 మందికి పైగా సందర్శకులు హాజరవుతారని అంచనా.



# జైహింద్ ర్యాలీని, బహిరంగ సభను విజయవంతం చేయండి

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 29 వ తేది గురువారం బాచుపల్లి రోడ్డులో జరగబోయే జైహింద్ ర్యాలీని, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. బుధవారం ఆయన, మల్కాజిగిరి ఆర్ కె నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయ కులను, కార్యకర్తలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ.. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు విఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుండి కేజిఆర్ కన్వెన్షన్ వరకు జరగబోయే జైహింద్ ర్యాలీని, అనంతరం బాచుపల్లి కోలన్ గోపాల్ రెడ్డి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు

# వీర సావర్కర్‌కు ఘన నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః బీజేపీ రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం వీర సావర్కర్ జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి సావర్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావర్కర్ స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారని అన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి నందికొండ గీతారెడ్డి, బొమ్మ రఘురాం నేత, గుండెల కిరణ్ కుమార్, నేరెంకి రవి, పద్మ రెడ్డి, కవిత, రాధిక, భారతి, లయ, అనిత, గీత, ప్రసన్న, సౌమ్య, మాధవి, విజయశ్రీ తదితర మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

### విద్యతోనే ఉన్నత శిఖరాలకు బంగారు బాటలు వేసుకోవాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థులకు చదువుకు మించిన ఐశ్వర్యం లేదని, క్రమశిక్షణ కలిగిన ఉన్నత విద్యతోనే ఉన్నత శిఖరాలకు బంగారు బాటలు వేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద సూరారం వెంకటరామ్ నగర్ కి చెందిన నార్త్ సిటీ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను కలిశారు . ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు అనుష్క నూనె (586), వివేక్ (571), జాన్సీ (567), కుంకుమ్ (558) ఝాన్సీ (557), గణేష్ (557), అర్చన (553), మనిత్ (552) లకు ఎమ్మెల్యే వివేకానంద అభినందించారు. ఉన్నత ఆశయాలతో విద్యను అభ్యసించి విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని అయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.